RNI NO : APTEL/2013/54450

# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

సంపుటి : 13 | సంచిక : 10 | రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 3 గురువారం,ఏప్రిల్,2025 | పేజీలు : 4+ | ₹ 3

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# వక్ఫ్ సవరణ బిల్లుపై లోక్‌సభలో తీవ్ర చర్చ

హైదరాబాద్ / నగరనిజం : వక్ఫ్ సవరణ బిల్లును మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు బుధవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లు పేద ముస్లింలకు న్యాయం చేయడానికేనని ఆయన పేర్కొన్నారు. అయితే, దీనిపై జరిగిన చర్చలో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య తీవ్ర వాదోపవాదనలు చోటుచేసుకున్నాయి. ఎన్డీఏ కూటమి బిల్లుకు మద్దతు తెలిపినప్పటికీ, ఇండియా కూటమి దీనికి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. వైఎస్సార్‌సీపీ కూడా బిల్లును వ్యతిరేకించింది. సభలో చర్చ సందర్భంగా ఎంఐఎం నేత అసదుద్దీన్ ఒవైసీ అసహనం వ్యక్తం చేస్తూ తన చేతిలోని పత్రాలను చించేశారు.

### పెద్ద సంస్కరణ: అమిత్ షా

కేంద్ర హోం మంత్రి అమిత్ షా మాట్లాడుతూ, ఈ బిల్లు వక్ఫ్ బోర్డుల అవినీతిని అరికట్టేందుకు, పేద ముస్లింల అభివృద్ధికి తీసుకువచ్చిన సంస్కరణ అని తెలిపారు. వక్ఫ్ బోర్డులో ముస్లిమేతరుల పాత్ర కేవలం పర్యవేక్షణకే పరిమితమని, మతపరమైన వ్యవహారాల్లో జోక్యం చేసుకునే అవకాశం లేదని స్పష్టంచేశారు. 2013లో కాంగ్రెస్ ప్రభుత్వం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం చేసిన మార్పుల వల్ల వక్ఫ్ బోర్డుకు ఆదాయం తగ్గిందని ఆరోపించారు. వక్ఫ్ బోర్డుకు చెందిన భూములు, నిధులు సమర్థవంతంగా ఉపయోగించేందుకు కొత్త చట్టం అవసరమని అన్నారు.

### కన్నడ హైకోర్టు నిర్ణయం

కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం వక్ఫ్ బోర్డుకు భూములను తక్కువ ధరకు లీజుకు ఇచ్చేందుకు యత్నించగా, హైకోర్టు ఆపిందని అమిత్ షా తెలిపారు. ఎన్నికల ప్రయోజనాల కోసమే కాంగ్రెస్ ఇలా చేస్తోందని విమర్శించారు.

### ప్రతిపక్షాల విమర్శలు

కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్ మాట్లాడుతూ, ఈ బిల్లుతో ముస్లింల హక్కులను కించపరిచేలా బీజేపీ వ్యవహరించిందని ఆరోపించారు. ఈ బిల్లును జేపీసీకి పంపినా, ప్రతిపక్ష అభ్యంతరాలను పట్టించుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ ఎంపీ వేణుగోపాల్ మాట్లాడుతూ, ఈ బిల్లు ఆరెస్సెస్ అజెండాకు అనుగుణంగా ఉందని, మత స్వేచ్ఛకు ముప్పుగా మారుతుందని అన్నారు. ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ మాట్లాడుతూ, బిల్లులోని ప్రతిపాదనలు రాజ్యాంగ విరుద్ధమని, ముస్లింల హక్కులను అణచివేయడానికే బీజేపీ ఈ మార్పులు తెచ్చిందని ఆరోపించారు. ముస్లిం మత స్థలాల భద్రతకు హామీ లేకుండా బిల్లు తీసుకురావడం దురుద్దేశపూరితమని విమర్శించారు.



### షా-అఖిలేష్ మధ్య ఆసక్తికర సంభాషణ

బిల్లుపై చర్చ సందర్భంగా సమాజ్‌వాదీ పార్టీ నేత అఖిలేష్ యాదవ్, అమిత్ షా మధ్య ఆసక్తికర వాదన చోటుచేసుకుంది. అఖిలేష్, బీజేపీ కొత్త అధ్యక్షుడిని ఎన్నుకోలేకపోతుందంటూ విమర్శించగా, అమిత్ షా సమాధానంగా, కాంగ్రెస్ పార్టీలో నేతలు ఐదుగురిలోనే మారిపోతారని, బీజేపీలో ప్రక్రియ ద్వారా ఎంపిక జరుగుతుందని కౌంటర్ ఇచ్చారు.

### బిల్లుపై కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే స్పందన

కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వక్ఫ్ బిల్లుపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. బిల్లు రాజ్యాంగ విరుద్ధమని, బీజేపీ మైనార్టీల హక్కులను అణగదొక్కేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు.

### పార్లమెంట్ భూమి వక్ఫ్‌దే అంటారేమో: కిరణ్ రిజిజు

మంత్రివర్గం బిల్లులో అనేక మార్పులు చేసినప్పటికీ ప్రతిపక్షాలు ప్రశ్నిస్తున్నాయని మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు వ్యాఖ్యానించారు. వక్ఫ్ ఆస్తుల వ్యవహారం రాజ్యాంగ ప్రమాణాలకు లోబడి ఉంటుందని, బిల్లు ముస్లింల మత విశ్వాసాలకు ఎలాంటి ఆటంకం కలిగించదని స్పష్టంచేశారు. ఈ బిల్లుపై రాజ్యసభలోనూ చర్చ జరగనుంది.

# గచ్చిబౌలి భూముల్లో పనులు తాత్కాలికంగా నిలిపివేయాలని తెలంగాణ హైకోర్టు ఈదేశం

హైదరాబాద్ / నగరనిజం : నగరంలోని కంచ గచ్చిబౌలి భూముల్లో పనులు తాత్కాలికంగా నిలిపివేయాలని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. వట ఫౌండేషన్, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై బుధవారం హైకోర్టులో వాదనలు కొనసాగాయి. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం గురువారం (ఏప్రిల్ 3) వరకు పనులు ఆపాలని ఆదేశిస్తూ, తదుపరి విచారణను మధ్యాహ్నం 2:15కి వాయిదా వేసింది.

### అటవీ భూమి కాదని ప్రభుత్వం వాదన

రాష్ట్ర ప్రభుత్వం తరఫున అడ్వొకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి వాదనలు వినిపిస్తూ, ఈ భూములను 2004లో ఐఎంజీ అకాడమీకి అప్పగించారని, ఆ ఒప్పందం రద్దయిందని తెలిపారు. ప్రభుత్వ రికార్డుల ప్రకారం, ఈ భూమి ఎక్కడా అటవీ భూమిగా పేర్కొనలేదని, పరిశ్రమల అవసరాలకు కేటాయించారని పేర్కొన్నారు.

### భూమి పరిరక్షణపై పిటిషనర్లు

వట ఫౌండేషన్, హెచ్‌సీయూ విద్యార్థుల తరఫున న్యాయవాది రవిశంకర్ వాదనలు వినిపిస్తూ, 2024లో రాష్ట్ర ప్రభుత్వం జీవో 54 ద్వారా 400 ఎకరాల ప్రభుత్వ భూమిని టీజీఐఐసీకి కేటాయించిందని తెలిపారు. అయితే, సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం, ఈ భూమిలోని చెట్లను తొలగించడానికి నిపుణుల కమిటీ అధ్యయనం అవసరమని పేర్కొన్నారు.




భూముల్లో మూడు చెరువులు, గుట్టలు, అరుదైన జంతువులు ఉన్నాయని, వాటిని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదని న్యాయవాది న్యాయస్థానానికి తెలిపారు. భూముల వద్ద బుల్డోజర్లతో చెట్లు తొలగిస్తున్న కారణంగా అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. హైకోర్టు ఈ అంశంపై ఇరువైపుల వాదనలు విన్న తర్వాత, తాత్కాలికంగా పనులు నిలిపివేయాలని ఆదేశించింది.

# విమానాశ్రయానికి ఉత్తర్వులు జారీ : కోమటిరెడ్డి



హైదరాబాద్ / నగరనిజం :తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం మరొక శుభవార్త అందించింది. ఆదిలాబాద్ విమానాశ్రయానికి అనుమతి ఇచ్చేందుకు అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఇదివరకే మామునూరు విమానాశ్రయానికి కేంద్రం ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. తాజాగా, రాష్ట్రంలో మరో విమానాశ్రయానికి భారత వాయుసేన గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ విషయాన్ని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రకటించారు. ఆదిలాబాద్ ప్రజలతో పాటు మొత్తం తెలంగాణ రాష్ట్ర ప్రజలకూ ఇది విశేషమైన వార్తగా మారిందని ఆయన తెలిపారు.ఇంతకుముందు మామునూరు విమానాశ్రయానికి అనుమతులు పొందిన తెలంగాణ ప్రభుత్వం, ఇప్పుడు ఆదిలాబాద్ విమానాశ్రయానికి కూడా గ్రీన్ సిగ్నల్ తెచ్చుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేసింది.కేవలం ఆరు నెలల వ్యవధిలోనే రెండు విమానాశ్రయాలకు కేంద్రం అనుమతులు మంజూరు చేయడం, రాష్ట్ర ప్రభుత్వ కృషికి నిదర్శనమని మంత్రి వెంకటరెడ్డి పేర్కొన్నారు.ఈ విమానాశ్రయాన్ని పౌర విమానాల రాకపోకలతో పాటు, ఎయిర్ ఫోర్స్ కార్యకలాపాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని భారత వాయుసేన సూచించినట్లు మంత్రి వెల్లడించారు. ఈ మేరకు అవసరమైన భూమిని ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియాకు (%ూూ×%) అప్పగించాలని సంబంధిత అధికారులకు లేఖ ద్వారా తెలియజేసినట్లు తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో విమానాశ్రయాల అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తున్నందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుకు మంత్రి వెంకటరెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. కేంద్రం నుంచి మరిన్ని అభివృద్ధి ప్రాజెక్టులు రాష్ట్రానికి రావాలని ఆశిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

## బహుజన యోధుడు సర్వాయి పాపన్న గౌడ్‌కు సీఎం రేవంత్ రెడ్డి నివాళులు



హైదరాబాద్ / నగరనిజం : నిరంకుశ రాచరికాలకు వ్యతిరేకంగా పోరాడిన బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, వందల ఏళ్ల కిందటే రాజకీయ, సామాజిక సమానత్వం కోసం పోరాడిన మహనీయుడు సర్వాయి పాపన్నగౌడ్‌ను స్మరించుకోవడం గర్వకారణమని తెలిపారు. వివక్షను ఎదుర్కొంటున్న వర్గాలను ఏకం చేసి, అణచివేతకు వ్యతిరేకంగా పోరాడిన మహాయోధుడని ఆయన కొనియాడారు. సర్వాయి పాపన్న గౌడ్ జీవితం నుండి ప్రతి ఒక్కరూ స్ఫూర్తి పొందాలని, సామాజిక సమానత్వం కోసం ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. దేశంలో అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన నాయకులను గుర్తుంచుకోవడం సమాజ బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు తోట లక్ష్మీకాంతరావు, పి. సంజీవరెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, సామాజిక నాయకులు పాల్గొని సర్వాయి పాపన్న గౌడ్‌కు నివాళులర్పించారు.

## జీహెచ్ఎంసీ ఫంక్షన్ హాల్‌లో సన్న బియ్యం పంపిణీ

శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరికేపూడి గాంధీ, జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్



రంగారెడ్డి / నగరనిజం : బుధవారం చందానగర్‌లోని జీహెచ్ఎంసీ ఫంక్షన్ హాల్‌లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరికేపూడి గాంధీ, జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేశారు. శాసనసభ్యులు మాట్లాడుతూ, ఈ పథకం ద్వారా ప్రజలకు లబ్ధి చేకూరుతుందని, తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి లబ్ధిదారుడికి సంతృప్తికరమైన భోజనం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఇంటిలో ఎంతమంది సభ్యులున్నా, వారికి వ్యక్తికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం అందజేస్తున్నామని పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ పథకంలో ఎలాంటి లోపాలు లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని రేషన్ దుకాణాల్లో సరిపడా నిల్వలు ఉండేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం.బి.సి. ఛైర్మన్ జయపాల్ యాదవ్, జిల్లా పౌర సరఫరాల అధికారి జి.శ్రీనివాస్, సివిల్ సప్లై మేనేజర్ గోపీకృష్ణ, స్థానిక కౌన్సిలర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న 315వ వర్ధంతి వేడుకలు

రంగారెడ్డి / నగరనిజం : బుధవారం సర్దార్ సర్వాయి పాపన్న 315వ వర్ధంతి సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని బి.సి. సంక్షేమ శాఖ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. బి.సి. సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి, సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాల ?ర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ, సర్దార్ సర్వాయి పాపన్న తెలంగాణ వీరుడు, ప్రజల ఆత్మగౌరవ ప్రతీక అని తెలిపారు. మొగలాయిల విస్తరణను తొలిసారి అడ్డుకున్న మహోన్నత నేత సర్వాయి పాపన్న అని, సామాన్య కుటుంబం నుంచి ఎదిగి సైన్యం సమకూర్చుకుని రాజులను ఎదుర్కొని, యుద్ధాలు చేసి రాజ్యాలను స్థాపించి పాలించిన అరుదైన నాయకుడని కొనియాడారు. యాదృచ్ఛికంగా జరిగిన ఓ సంఘటన తర్వాత తన సొంత సైన్యాన్ని ఏర్పరిచి మొగలాయిలను ఎదురించిన తొలి తెలంగాణ రాజు సర్వాయి పాపన్న అని, 33 రాజ్యాలను స్థాపించి జీవించినంతకాలం రాజుగా జీవించారని వివరించారు. అలాంటి మహనీయుడు తెలంగాణ ప్రజలందరికీ ఆదర్శప్రాయుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి బి. కేశురాం, కలెక్టరేట్ ఏఓ సునీల్, సహాయ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారులు పి. రమేష్, వై. మాధవ రెడ్డి, కుల సంఘ నాయకులు బోయపల్లి సుధాకర్ గౌడ్, నర్సింహ గౌడ్, బండి రాజు గౌడ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 42 శాతం రిజర్వేషన్ల అమలు బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే

- ఆ అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది కదా?
- కాంగ్రెస్ చేతగానితనాన్ని కేంద్రంపై రుద్ది తప్పించుకోవాలనుకుంటున్నారు
- మోదీ ప్రభుత్వాన్ని అడిగి కాంగ్రెస్ మేనిఫెస్టోలో పొందుపరిచారా?
- మతపరమైన రిజర్వేషన్లకు మోదీ ప్రభుత్వం వ్యతిరేకమని మీకు తెలియదా?
- తెలిసి కూడా ముస్లింలను బీసీ జాబితాలో ఎందుకు చేర్చారు?
- 56 శాతమున్న బీసీలను 46 శాతానికి తగ్గించి మోసం చేసింది కాంగ్రెస్
- 42 శాతం బీసీ రిజర్వేషన్లలో 10 శాతం ముస్లింలే లబ్ది పొందుతారు
- ఇప్పటికే బీసీలకు 27 శాతం రిజర్వేషన్లు అమలవుతున్నాయి
- బీసీలకు అదనంగా ఒరిగేది 5 శాతమేనా?
- ముస్లింలకు లబ్ది చేకూర్చేందుకు బీసీ రిజర్వేషన్లను తెచ్చినట్లుంది
- బీసీలకు కాంగ్రెస్ అన్యాయం చేస్తుంటే బీసీ సంఘాలు ఎందుకు నోరెత్తడం లేదు?
- నిలదీయాల్సింది పోయి కాంగ్రెస్ ను సంకనేసుకుని ఢిల్లీలో ధర్నా పేరుతో డ్రామాలాడుతారా?
- బీసీలుసహా తెలంగాణ సమాజమంతా కాంగ్రెస్ కు గుణపాఠం చెప్పడం ఖాయం
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్



హైదరాబాద్ ఏప్రిల్ 2 (నగరనిజం న్యూస్ ) : బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే. రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 ప్రకారం ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం సొంతంగా డెడికేషన్ కమిషన్ వేసుకుని చట్ట ప్రకారం బీసీ రిజర్వేషన్లను అమలు చేసుకునే అధికారం ఉంది అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చింది. ఆనాడు నరేంద్రమోదీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం ఒప్పుకుంటేనే అమలు చేస్తామని చెప్పలేదు కదా? ఆ హామీ ఇచ్చేటప్పుడు మోదీ ప్రభుత్వాన్ని సంప్రదించలేదు కదా? మరి ఇప్పుడెందుకు మోదీ ప్రభుత్వంపై నెట్టి తప్పించుకోవాలని చూస్తున్నారని ప్రశ్నించారు. రాజ్యాంగ పుస్తకాన్ని చేతిలో పట్టుకొని షో చేయడం కాదు... ఆ రాజ్యాంగంలో ఏముందో అర్థం చేసుకొని అమలు చేయాలనే ఇంగిత జ్ఞానం కాంగ్రెస్ నేతలకు లేదు.నిజానికి రాష్ట్రంలో కాంగ్రెస్ కు స్పష్టమైన మెజారిటీ ఉంది. బీఆర్ఎస్ సపోర్ట్ కూడా ఉంది. అట్లాంటప్పుడు రాష్ట్రంలో అమలు చేసుకునే అధికారం ఉంది కదా? బీజేపీపై నెపం ఎందుకు నెడుతున్నారు? ఇది ముమ్మాటికీ పలాయనవాదమేనాన్నారు.మతపరమైన రిజర్వేషన్లకు బీజేపీ ముమ్మాటికీ వ్యతిరేకం. తెలంగాణలో 56 శాతానికిపైగా ఉన్న బీసీ జనాభాను కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే 46 శాతానికి తగ్గించింది. దీంతోపాటు 80 శాతానికిపైగా ముస్లింలను బీసీ జాబితాలో చేర్చి బీసీల పొట్ట కొడుతున్నారు. ఇప్పటికే కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం బీసీలకు 27 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తున్నారు. కాంగ్రెస్ రూపొందించిన 42 శాతం రిజర్వేషన్ల బిల్లులో 10 శాతం మంది ముస్లింలే ఉన్నారు. అంటే ఈ బిల్లువల్ల ముస్లింలు అదనంగా 10 శాతం రిజర్వేషన్ల లబ్ది పొందితే, బీసీలకు అదనంగా దక్కేది 5 శాతం మాత్రమే. ఈ లెక్కన బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేసినట్లా? అన్యాయం చేసినట్లా? మనీ ప్రశ్నించారు. కాంగ్రెస్ తీరును చూస్తుంటే ముస్లింల కోసమే బీసీ రిజర్వేషన్లు తెచ్చినట్లు స్పష్టమవుతోంది. మరి బీసీలకు ఇంతటి ఘోరమైన అన్యాయం జరుగుతుంటే బీసీ సంఘాల నాయకులు ఎందుకు మాట్లాడటం లేదు? పైగా కాంగ్రెస్ ను సంకనేసుకుని ఢిల్లీకిపోయి ధర్నాల పేరుతో డ్రామాలాడటం ఎంతవరకు కరెక్ట్? కాంగ్రెస్ తీరును, బీసీ సంఘాల తీరును బలహీనవర్గాల ప్రజలతోపాటు తెలంగాణ సమాజమంతా గమనిస్తోంది. సమయం వచ్చినప్పుడు గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారనే విషయాన్ని గుర్తుంచుకుని ఇకనైనా బీసీ రిజర్వేషన్ల అమలుపై చిత్తశుద్ధితో క్రుషి చేయాలని కోరుతున్నానన్నారు.

# తెలంగాణ హైకోర్టు అధ్యక్షునిగా జగన్



హైదరాబాద్ ఏప్రిల్ 2 (నగరనిజం న్యూస్): తెలంగాణ హైకోర్టు అధ్యక్షుని గా ఏ జగన్ ఘనవిజయం సాదించారు. తెలంగాణ హైకోర్టు చరిత్రలోనే భారీ మెజారిటీ తో తెలంగాణ హైకోర్టు అధ్యక్షుని గా ఏ జగన్ ఘనవిజయం సాధించిన నేపద్యం లో శివసేన తెలంగాణ రాష్ట్ర ప్రాథనా కార్యదర్శి ఏ సుదర్శన్ హైకోర్టులో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లో అడ్వకేట్ పి రాజేష్ , కోర కొప్పులకృష్ణ గౌడ్, జై కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ హక్కుల సాధనకై న్యూఢిల్లీ ధర్నా ప్రభుత్వం తనకు అనుకూలంగా మార్చుకునే వైనం

- రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ ఛైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావు



హైదరాబాద్ ఏప్రిల్ 2 (నగరనిజం న్యూస్ ) : తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లుల అమలుపై రాష్ట్ర ప్రభుత్వం సాధికారికంగా ముందడుగు వేయకుండానే,రాష్ట్ర గవర్నర్‌తో బీసీ బిల్లులను ఆమోదింపజేసే ప్రయత్నాన్ని సీరియస్‌గా చేయకుండా, రాజకీయ ప్రహసనంగా వ్యవహరించడాన్నిరాష్ట్ర బీసీ కమిషన్ మాజీ ఛైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావు తప్పు పట్టారు.కేంద్ర ప్రభుత్వం బీసీల విషయమై గణనీయంగా చేసింది ఏమీ లేదు. బీసీలకు అనుకూలంగా వ్యవహరించలేదు.దేశం మొత్తం బీసీలు కులగణనను డిమాండ్ చేస్తుంటే కూడా కేంద్రం పట్టించుకోకపోవడం బాధాకరం.అయినా, ఈ సమయంలో కేంద్రంపై విమర్శలు చేయడం సరైనది కాదు.బిల్లును 9వ షెడ్యూల్‌లో చేర్పించేందుకు కేంద్రంతో సుహృద్భావం వ్యవహరించి, రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేయాల్సిన అవసరం ఉంది," అని డా. వకుళాభరణం స్పష్టం చేశారు.ఢిల్లీలో బీసీ సంఘాలు నిర్వహించిన ధర్నా శాంతియుతంగా, నిబద్ధతతో సాగిందని, ప్రజాస్వామ్యబద్ధంగా ముందుకెళ్లే ధర్మపోరాటంగా అభివర్ణించారు.బీసీలు చేస్తున్నది ధర్మపోరాటమేనని, ఇది రాష్ట్రంలో బీసీ చైతన్యానికి ప్రతీకగా, రానున్న రోజులలో రాజ్యాధికార సాధనకు నిదర్శనంగా నిలుస్తుందన్నారు.అయితే, ఆ ధర్నాను అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు, మంత్రులు, ప్రజాప్రతినిధులురాజకీయ ప్రయోజనాల కోసం వక్రీకరించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన విమర్శించారు.బిల్లులు గవర్నర్ ఆమోదం పొందకముందే ఢిల్లీకి వెళ్లి ధర్నాలు చేయడం వల్ల బీసీలకు న్యాయం జరగదని,ప్రజలను తప్పుదారిలో నడిపించే అవకాశాన్ని ప్రభుత్వానికి ఇవ్వడం సముచితం కాదు అని డా. వకుళాభరణం తెలిపారు.రాష్ట్రంలో కుల గణన చేపట్టడం గొప్ప విషయం.అయితే ఎన్నో సూచనలు చేసినప్పటికీ, పెడ చెవినా రాష్ట్ర ప్రభుత్వం తనదైన నిర్లక్ష్య వైఖరిని కొనసాగించడం పట్లమేము వ్యతిరేకం వ్యక్తం చేయక తప్పడం లేదు. జరిగిన పొరపాట్లను సరైన రీతిలో సరిదిద్దే పని చేయలేదు," అన్నారు డా. వకుళాభరణం.56 శాతం జనాభా ఉన్నా%ౌ% 21 శాతం మాత్రమే రిజర్వేషన్తెలంగాణలో బీసీల జనాభా 56 శాతానికి పైగా ఉన్నా, విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్ 29 శాతానికి మించదు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు ప్రస్తుతం 21 శాతమే రిజర్వేషన్ ఉంది.ఈ అసమానతల నేపథ్యంలో 42 శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లులను శాసనసభ, మండలిలో ఏకగ్రీవంగా ఆమోదించినట్టు గుర్తు చేశారు.కుల గణాంకాల ఆధారంగా తీసుకొచ్చిన ఈ బిల్లులు శాస్త్రీయంగా, న్యాయబద్ధంగా ఉన్నాయని స్పష్టం చేశారు.గవర్నర్ ఆమోదం తర్వాతే కేంద్రం చర్యలుతమిళనాడులో 69 శాతం రిజర్వేషన్ చట్టాన్ని 9వ షెడ్యూల్‌లో చేర్చినట్టు,తెలంగాణ బిల్లును కూడా కేంద్రం 9వ షెడ్యూల్‌లో చేర్చాలంటే గవర్నర్ ఆమోదం అనంతరం చట్టం అమల్లోకి రావాల్సిన అవసరం ఉందన్నారు.గవర్నర్ ఆమోదం లేకుండానే కేంద్రాన్ని లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేయడం రాజ్యాంగ వ్యవస్థకు విరుద్ధమని హెచ్చరించారు.ప్రభుత్వ నిర్లక్ష్యం ఆందోళనకరంబిల్లులు తెచ్చినప్పటికీ, వాటి అమలుకు అవసరమైన ప్రక్రియలో ప్రభుత్వ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని విమర్శించారు.గవర్నర్ ఆమోదం కోసం అధికారిక కృషి లేకుండా, ప్రత్యక్ష న్యాయ చట్ట ప్రక్రియలు చేపట్టకుండా,ప్రజల్లో కేంద్రంపై వ్యతిరేకత సృష్టించేందుకు ప్రభుత్వం ప్రయత్నించడం నిర్వీర్యతకు దారితీస్తుందని హెచ్చరించారు.బీసీ హక్కులను నిర్వీర్యంగా మారకుండా రక్షించాలంటే ప్రభుత్వం చట్టబద్ధమైన మార్గాన్ని అనుసరించాలని డా. వకుళాభరణం అన్నారు.చివరగా%ౌ%"42 శాతం రిజర్వేషన్ సామాజిక న్యాయం సాధనలో కీలకమైన అడుగు.దీనిని రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం సమంజసం కాదు.గవర్నర్ ఆమోదం వచ్చిన తర్వాతే కేంద్రంతో చర్చలు జరిపి, పార్లమెంట్ ద్వారా 9వ షెడ్యూల్‌లో చేర్చే ప్రక్రియను ప్రారంభించాలి.ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రామాణిక గణాంకాలు, న్యాయపరమైన నివేదికలు, విధివిధానాలు సిద్ధం చేయాలి.పార్లమెంట్ రెండు సభల్లో ఆమోదం పొందే ప్రక్రియను తేలికగా తీసుకోవడం అనవసరం.రాజకీయ ప్రచారాలతో కాదు, చట్టపరమైన ధోరణితో, కేంద్రంతో సుహృద్భావంతో ముందుకు సాగాలి.లేకపోతే బీసీలకు అన్యాయం జరగే ప్రమాదం లేకపోలేదు," అని డా. వకుళాభరణం హెచ్చరించారు.

# బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి: అదనపు కలెక్టర్ నగేష్




మెదక్ బ్యూరో/ నగర నిజంలిఏప్రిల్ 02లిబహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు.బుధవారం ఐడిఓసి కార్యాలయంలో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలకు అదనపు కలెక్టర్ నగేష్, బీసీ సంఘం నాయకులతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా సర్వాయి పాపన్న గౌడ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూబహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గొప్ప స్వాతంత్ర్య సమర యోధుడని అతని సేవలను కొనియాడారు. సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కుల, మత, జాతి విభేదాలు లేకుండా సమసమాజ నిర్మాణ స్థాపన కోసం పోరాటం చేసిన గొప్ప పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న అని అన్నారు. సర్వాయి పాపన్న 17వ శతాబ్దంలో బహుజన రాజుగా చరిత్రలో నిలిచారని పేర్కొన్నారు. గౌడ కులస్తుల సంక్షేమం కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారులు వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాస పథకంను అధికారులు అప్రమత్తంగా ఉండి విజయవంతం చేయాలి


- రాజీవ్ యువ వికాస పథకం దరఖాస్తు ఏప్రిల్ 14 వరకు పొడిగింపు
- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 2 నగర నిజం :రాష్ట్ర ప్రభుత్వంరాజీవ్ యువ వికాస పథకం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని,ఈ పథకం అమలు కు అధికారులు అప్రమత్తం గా ఉండి కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలనీ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.బుధవారం వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి ఎం పి డి ఓ లు, తహసీల్దార్ లు, మున్సిపల్ కమిషనర్ లకు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి మండల కేంద్రములోరాజీవ్ యువ వికాస కేంద్రం ఏర్పాటు చేసి, రాజీవ్ యువ వికాస కేంద్రాల ద్వారా లబ్ది దారులనుండి దరఖాస్తు ల సేకరణ చేపట్టాలని అధికారులకు ఆదేశించారు.ఏప్రిల్ 14 వరకు దరఖాస్తులు స్వీకరించండము జరుగుతుందని,రాజీవ్ యువ వికాసం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తుందని, అధికారులు అప్రమత్తంగా ఉండి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని . నిరుద్యోగ యువత వారి కాళ్లపై వారు నిలబడాలన్న మహోన్నత ఆశయంతో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకానికి పదివేల కోట్లు ఖర్చు చేస్తుందని, అధికారులు అంతా మనసుపెట్టి పనిచేయాలని ఆదేశించారు.లబ్ది దారులకు సంబందించిన కుల, ఆదాయ, ధ్రువీకరణ సర్టిఫికెట్ లను తహసీల్దార్ లు వెంటనే జారీ చేయాలనీ అధికారులకు ఆదేశించారు. 50 వేల వరకు లబ్ధి పొందిన వారికి వారం రోజులపాటు, 50 వేల నుంచి రెండు లక్షల వరకు లబ్ధి పొందిన వారికి 15 రోజులపాటు, 2 లక్షల నుంచి నాలుగు లక్షల వరకు ప్రయోజనం పొందిన వారికి నెలరోజుల పాటు శిక్షణ కార్యక్రమాలు ఉంటాయని, శిక్షణ పూర్తి చేసుకొని వచ్చిన వారికి వెంటనే గ్రౌండింగ్ చేసి నగదు అందజేయాల్సి ఉంటుందని అన్నారు. జూలై మొదటి వారం వరకు ఈ కార్యక్రమం పూర్తి చేయాలని ఆదేశించారు. దరఖాస్తుల స్వీకరణ మొదలు గ్రౌండ్ వరకు నిరుద్యోగ యువత ఇబ్బందులు ఎదుర్కోకుండా ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించేందుకు ప్రతి మండలం లో ఒక యువ అధికారిని నియమించాలని ఆదేశించారు.సన్న బియ్యం పథకం పేదవారి గుండెలో శాశ్వతంగా ఉండాలనే సంకల్పం తో రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించడం జరిగిందని, ధనిక, పేద అనే తేడా లేకుండ ఉండాలనే ఉద్దేశం తో సన్న బియ్యం పంపిణీ పథకాన్ని తీసుకు వచ్చిందని, ఈ పథకాన్ని డీలర్లు పక్కద్బంధీగా అమలు చేయాలని, డీలర్లు ఎవ్వరు కూడా లబ్ధిదారులకు సన్న బియ్యం కాకుండా దొడ్డు బియ్యం ఇవ్వకూడదని, ప్రతి డీలరు ప్రభుత్వం ఆదేశాల మేరకు సన్న బియ్యం పంపిణీ కి అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు..పెట్రోల్ బంక్ లకు సంబంధించి తహసీల్దార్ లు స్థల సేకరణ చేపట్టాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, డి ఆర్ డి ఓ శ్రీనివాస్, నవీన్, హనుమంతు రావు, కమలాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# రాజీవ్ యువ వికాస పథకం దరఖాస్తు పొడిగింపు

- దరఖాస్తు చివరి తేదీ ఏప్రిల్ 14
- డిఎండబ్ల్యూఓ హనుమంతరావు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 2 నగర నిజం :రాజీవ్ యువ వికాస పథకము ద్వార స్వయం ఉపాధి పథకాలకు దరఖాస్తులు గడువు 14.04.2025 వరకు పొడిగించారని డిఎండబ్ల్యూఓ హనుమంతరావు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ద్వార మైనారిటీలు అనగా ముస్లిములు, క్రైస్తవులు, సిక్కులు, బౌద్ధులు, జైనులు మరియు పారశిల కొరకు అర్హులైన అభ్యర్థులు ద్వారా ఏప్రిల్ 14 వతేదీ లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.

**అర్హతలు**

వ్యవసాయ పథకాలకు 21-55 సంవత్సరాలు (జూలై 1నాటికి), వ్యవసాయ మరియు సంబంధిత రంగాలకు: 21 నుండి 60 సంవత్సరాలలోపు వయసు కలిగి ఉండాలని ఆయన తెలిపారు.దరఖాస్తు చేసుకునే వారికి ఆధార్ , రేషన్ కార్డు, ఆదాయ ధ్రువపత్రం కలిగి ఉండాలని ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో సంవత్సరానికి రూ.1,50,000 లోపు,పట్టణ ప్రాంతాలలో సంవత్సరానికి రూ.2,00,000 మించకుండ ఉండాలని అన్నారు.తెలంగాణ ఏర్పాటు తర్వాత జారీ చేసిన కుల ధ్రువికరణ పత్రము కలిగి ఉండాలని తెలిపారు.రవాణా పథకాలకు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని,అదేవిధంగా వ్యవసాయ పథకాలకు పథకాలకు పట్టాదార్ పాస్ బుక్ ఉండాలని తెలిపారు.దివ్యాంగులకు సదరం ధ్రువపత్రం కలిగి ఉండాలని అన్నారు. మొత్తం లక్ష్యంలో మహిళలకు కనీసం 25 శాతం, అదేవిధంగా ఒంటరి మరియు వితంతువులు, వికలాంగులు కనీసం 5 శాతం అర్హులని తెలిపారు.తెలంగాణ ఉద్యమ వీరులు, ఎస్సీ ఉపవర్గ ఉద్యమాల్లో త్యాగం చేసిన వారి కుటుంబాలు,స్వయం ఉపాధిక లో నైపుణ్యం ఉన్నవారు పోర్టల్లో నమోదు చేసుకొని అట్టి ఫారమ్ ను డౌన్లోడ్ చేసుకొని తెలుపబడిన డాక్యుమెంట్లతో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారు మండల ప్రజా పరిషత్ కార్యాలయము నకు సమర్పించాలని అదేవిధంగా పట్టణ ప్రాంతాలకు చెందిన వారు మున్సిపల్ కార్యాలయములో సమర్పించాలని ఆయన తెలిపారు.ఒక కుటుంబానికి/రేషన్ కార్డుకి చెంది గత 5 సంవత్సరాల్లో ప్రభుత్వము నుండి లబ్ది (సబ్సిడీ) పొందిన వారు అనర్హులని ఆయన తెలిపారు.ఆర్థికంగా సాధ్యమయ్యే స్వయం ఉపాధి కార్యకలాపాన్ని ఎంపిక చేసుకోవాలి డిఎండబ్ల్యుఓ హన్మంతరావు తెలిపారు.

# అర్హులైన ప్రతి పేదవాడికి సన్న బియ్యం పంపిణీ

- కేరెల్లి గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న సభాపతి
- ముఖ్యమంత్రి సహాయ నిధి కింద9 మంది లబ్ధిదారులకు 5.65 లక్షల చెక్కుల పంపిణీ
- శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 2 నగర నిజం : వికారాబాద్ జిల్లాలో అర్హులైన ప్రతి పేదవాడికి సన్నబియ్యాన్ని అందించడం జరుగుతుందని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. బుధవారం దారూర్ మండలం కేరెల్లి గ్రామంలో సన్న బియ్యం పంపిణీ, ధారూర్ లోని రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభాపతి ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా 2,48,122 రేషన్ కార్డుల ద్వారా 8,52,122 మంది లబ్ధిదారులకు చౌక ధరల దుకాణాల ద్వారా నెలకు 5,582 మెట్రిక్ టన్నుల సన్న బియ్యాన్ని ఉచితంగా పంపిణీ జరుగుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 3 కోట్ల 10 లక్షల మంది లబ్ధిదారులకు ప్రజా పంపిణీ పథకంలో భాగంగా చౌక ధరల దుకాణాలు ద్వారా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఒక్కరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యాన్ని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 10 లక్షల నూతన రేషన్ కార్డులను మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. అనారోగ్యానికి గురై చికిత్స పొందిన వారికి ముఖ్యమంత్రి సహాయనిధి, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. దారూర్ మండలంలో షాదీ ముబారక్, కళ్యాణ్ లక్ష్మి పథకంలో భాగంగా 94 మంది లబ్ధిదారులకు అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 5 లక్షల 65 వేల రూపాయల చెక్కులను 9 మంది లబ్ధిదారులకు స్పీకర్ అందజేశారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో వాసు చంద్ర, జిల్లా పౌరసరఫరాల అధికారి మోహన్ బాబు, తహసిల్దార్ సాజిదా బేగం, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

నగరనిజం

3 గురువారం,ఏప్రిల్,2025

# 4న మెదక్‌లో విద్యుత్ గ్రీవెన్స్ డే



● జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెడింగ్ ఇంజనీర్ .శంకర్.

మెదక్ బ్యూరో: నగర నిజంలిఏప్రిల్ 02లివిద్యుత్ వినియోగదారుల సమస్యలపై మెదక్ పట్టణంలోని జిల్లా విద్యుత్ శాఖ సర్కిల్ కార్యాలయంలో ఈ నెల 4న సి.జి.ఆర్ .ఎఫ్ (కస్యూమర్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ ఫోరమ్ ) హైదరాబాద్ ఆధ్వర్యంలో గ్రీవెన్స్ డే నిర్వహించనున్నట్టు మెదక్ జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెడింగ్ ఇంజనీర్ .శంకర్ గారు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సమస్యల పరిష్కారానికి హాజరయ్యేవారు ఆధార్ కార్డు, కరెంటు బిల్లు రసీదు తీసుకొని రావాలని పేర్కొన్నారు. ఈ నెల 4న ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 01:00 వరకు గ్రీవెన్స్ డే నిర్వహించనున్నట్లు చెప్పారు. మెదక్ డివిజన్ మరియు తూప్రాన్ డివిజన్ పరిధి లోని విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు

## ప్రతి పేద కుటుంబానికి నాణ్యమైన ఉచిత సన్న బియ్యం పంపిణీ

- వికారాబాద్ మున్సిపల్ కేంద్రంలో సన్న బియ్యం పంపిణీ చేసిన స్పీకర్
- జిల్లాలో 22,404 తెల్ల రేషన్ కార్డుల పంపిణీ
- జిల్లాలో 8,52,122 మంది లబ్ధిదారులకు ఉచిత సన్న బియ్యం పంపిణీ
- జిల్లాలో ప్రతి నెల 5,582 మెట్రిక్ టన్నుల ఉచిత సన్న బియ్యం పంపిణీ
- స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 2 నగర నిజం : వికారాబాద్ జిల్లాలోని ప్రతి పేద కుటుంబానికి నాణ్యమైన సన్నబియ్యాన్ని పంపిణీ చేయనున్నట్లు శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. బుధవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలో పాత గంజిలోని చౌక ధర దుకాణం లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని సభాపతి ప్రారంభించారు.ఈ సందర్భంగా సభాపతి ప్రసాద్ కుమార్ మాట్లాడుతూరాష్ట్రవ్యాప్తంగా 3 కోట్ల 10 లక్షల మంది లబ్ధిదారులకు ప్రజా పంపిణీ పథకంలో భాగంగా చౌక ధరల దుకాణాలు ద్వారా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఒక్కరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యాన్ని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 10 లక్షల నూతన రేషన్ కార్డులను మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. వికారాబాద్ జిల్లాలో నూతనంగా 22,404 రేషన్ కార్డులను మంజూరి చేయడం జరిగిందని ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 2,48,122 రేషన్ కార్డుల ద్వారా 8,52,122 మంది లబ్ధిదారులకు చౌక ధరల దుకాణాల ద్వారా నెలకు 5,582 మెట్రిక్ టన్నుల సన్న బియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు స్పీకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ , డిసిసిబి డైరెక్టర్ కిషన్ నాయక్, ఆర్డీవో వాసు చంద్ర, జిల్లా పౌరసరఫరాల అధికారి మోహన్ బాబు, తహసిల్దార్ లక్ష్మీనారాయణ, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో బహుజనులు ఐక్యంగా ఉద్యమించాలి

● గౌడ సంఘం రాష్ట్ర నాయకులు అమరగాని వెంకన్న గౌడ్



ఖమ్మం : ఏప్రిల్ 2, ( నగర నిజం ):ఖమ్మం : సమసమాజ స్థాపన కోసం సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో బహుజనులు ఐక్యంగా ఉద్యమించాలని గౌడ సంఘం రాష్ట్ర నాయకులు అమరగాని వెంకన్న గౌడ్ పిలుపునిచ్చారు . బుధవారం సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా ట్యాంక్ బండ్ వద్ద గల పాపన్న గౌడ్ విగ్రహానికి గౌడ ప్రముఖులతో కలిసి పూలమాలలు వేసి నివాళు లర్పించారు . ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అమరాగాని వెంకన్న గౌడ్ మాట్లాడుతూ 17వ శతాబ్దంలోనే దక్కన్ కోటపై మొదటిసారిగా బహుజన రాజ్యాన్ని స్థాపించిన పోరాట యోధుడు సర్వాయి పాపన్న గౌడ్ అని ఆయన అన్నారు . కుల , మత , వర్గ విభేదాలు లేని సమాజం కోసం సుమారు 350 ఏళ్ల క్రితమే పాపన్న గౌడ్ కృషి చేశాడన్నారు . గౌడ కులంలో జన్మించి ఆదిపత్య కులాల యొక్క అధికారాన్ని , బానిసత్వాన్ని దిక్కరించి దళిత బహుజనలను రాజ్యాధికారం వైపు నడిపిన తొలి బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని ఆయన సేవలను కొనియాడారు . సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో గౌడ సోదరులంతా ఐక్యంగా ముందుకు పోవాలన్నారు . ఈ కార్యక్రమంలో గౌడ మరియు గోపా ప్రముఖులు బోడపట్ల వెంకన్న గౌడ్ బిచ్చాల తిరుమలరావు గౌడ్ డా.బొల్లికొండ శ్రీనివాసరావు గౌడ్ డా.కేసగాని రాజశేఖర్ గౌడ్ పోతగాని కృష్ణారావు గౌడ్ ఊడుగు శ్రీనివాసరావు గౌడ్ మారగాని సుదర్శన్ గౌడ్ తోడేటి దుర్గ ప్రసాద్ గౌడ్ నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్ తాళ్లపల్లి రామకృష్ణ గౌడ్ తోలుపునూరి దానయ్య గౌడ్ పెద్దపోలు వెంకటేశ్వర్లు గౌడ్ మారగాని పూర్ణచంద్రరావు గౌడ్ చేబ్రోలు ఇంద్రసేన గౌడ్ , కప్పల మధు గౌడ్ సింగం జనార్ధన్ గౌడ్ బండి నాగేశ్వరరావు గౌడ్ వీరేందర్ గౌడ్ , బాలకృష్ణ గౌడ్ కుమిలి శ్రీనివాసరావు గౌడ్ ఆంజనీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్న భోజన ప్లేట్లు అందించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్




ఖమ్మం : ఏప్రిల్ 2, ( నగర నిజం బ్యూరో): నేలకొండపల్లి మండలం,కట్టు కాచారం గ్రామం లో గల యు పి ఎస్ స్కూల్ నందు విద్యార్థిని విద్యార్థులకు 50 మధ్యాహ్న భోజన ప్లేట్లు బహుకరించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు చదువు లో మంచిగా రాణించి భవిష్యత్ లో ఉన్నత స్థాయి చేరుకొని,ఊరికి మరియు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల.సీతారాములు ఆత్మ కమిటీ డైరెక్టర్ ఎన్ పీ చారి కళ్లెం శేష్ రెడ్డి,ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు గ్రామ సెక్రటరీ,గ్రామ పెద్దలు పుల్లయ్య,సైదులు నాయక్, పీరు తదితరులు పాల్గొన్నారు

## శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న మంత్రి పొంగులేటి దంపతులు



ఖమ్మం : ఏప్రిల్ 2, ( నగర నిజం బ్యూరో ):ఖమ్మం : శ్రీశైల మహాక్షేత్రంలోని భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామిని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, మాధురి దంపతులు బుధవారం ఉదయం దర్శించుకున్నారు. మంత్రి దంపతులకు ఆలయ రాజగోపురం వద్ద అర్చకులు, ఆలయ అధికారులు సాదర స్వాగతం పలికారు. అనంతరం స్వామి వార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీర్వచన మండపంలో మంత్రి దంపతులకు వేద ఆశీర్వచనం చేయగా, ఆలయ అధికారులు తీర్థప్రసాదాలు, స్వామివార్ల ఫొటోను అందజేశారు.

## ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చూసి ఓర్వలేక ప్రతి పక్షం విమర్శలు చేస్తుంది.

● రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు



ఖమ్మం : ఏప్రిల్ 2, ( నగర నిజం బ్యూరో ):కేసీఆర్ రైతులకు కన్నీళ్లు వస్తున్నాయి నేను చూడ లేకపోతున్నాను అని బాధపడుతున్నా!మార్పు అంటే ఇదేనా అని అంటున్నారు కానీ మార్పు అంటే ఏమిటి 15 నెలల్లో ఇందిరమ్మ రాజ్యంలో రైతులు చూసారని ఆయన అన్నారు.చరిత్రలో ఎప్పుడూ చేయని విధంగా 21 వేల కోట్ల రూపాయలు రుణమాపి చేసినందుకు చూడలేకపోతున్నారా,రైతు భరోసా ఎకరాకు 12 వేల రూపాయల ఇస్తున్నందుకు చూడలేకపోతున్నారా అంటూ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ప్రశ్నించారు..సన్న ధాన్యానికి 500 బోనస్ తో పాటు,ప్రకృతి వైపా రిత్యాలు వచ్చినప్పుడు పంట నష్టపరిహారంగా ఎకరాకు 10 వేల రూపాయల ఇచ్చామని ఆయన తెలిపారు.పామాయిల్ ధర టన్నుకు 21 వేల రూపాయలు ఇవ్వడం తో పాటుచరిత్రలో ఎప్పుడూ లేని విధంగా నిరంతరాయంగా ఉచిత కరెంటు రైతులకు సప్లై చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.రైతులకుఎలాంటి ఇబ్బందులు లేకుండా విత్తనాలు,ఎరువులు సప్లై చేయడం తో పాటు ప్రతి గింజను కొనుగోలు కేంద్రంలో ఎం ఎస్ పి రేటుకు కొనుగోలు చేస్తున్నామన్నారు.భగవంతుని దయ వల్ల కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిర్మాణం అయినా ప్రాజెక్టులు నిండటం వలన రాష్ట్రంలో రెండు పంటలు పండి మంచి ధరలతో ప్రభుత్వం గిట్టుబాటు ధరలకు కొనడంతో రైతులు చాలా సంతోషంగా ఉన్నారని ఆయన చెప్పారు. ప్రభుత్వం మీదా నమ్మకంతో సన్న వరి ధాన్యానికి 500 బోనస్ ఇస్తున్నారని నమ్మి రెండు సీజన్లలో కూడా సన్నవడ్లు వేసి అదే ధాన్యాన్ని రాష్ట్రంలో 3 కోట్ల నిరుపేదలకు సన్న బియ్యం ఇస్తున్న ప్రభుత్వ సంకల్పానికి రైతులు రైతు కూలీలు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు.కేసీఆర్ దేశంలో ఎక్కడైనా లేదా గత 10 సంవత్సరాల కాలంలో ఈ రకంగా ఎప్పుడైనా మీ ప్రభుత్వం ఇలాంటి సాహసం చేసిందా ఒక్కసారి ఆలోచించుకోవాలని ఆయన అన్నారు...

## పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై సమగ్ర విచారణ జరిపించాలి

- ప్రవీణ్ పగడాల హత్యపై సీబీఐతో విచారణ చేపట్టాలి
- క్రైస్తవ సోదరులపై జరుగుతున్న దాడులను అరికట్టాలి
- పట్నం నియోజకవర్గ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పాస్టర్ కె.దినాకర్
- పట్నంలో క్రిస్టియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ







ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 2 ( నగరనిజం ) : ప్రవీణ్ పగడాల హత్యపై సమగ్ర విచారణ జరిపించాలని ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పాస్టర్ కె.దినాకర్ డిమాండ్ చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలో పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతికి సంతాపంగా బుధవారం నియోజకవర్గ పాస్టర్స్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో 500 మందితో శాంతి ర్యాలీని నిర్వహించారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన క్రైస్తవ మత బోధకుడు పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి పట్ల నియోజకవర్గ, మండల పాస్టర్లు, సంఘస్తులు నిరసన వ్యక్తం చేస్తూ, తమ సంతాపాన్ని తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పాస్టర్ దినాకర్, నియోజకవర్గ క్రిస్టియన్ కోఆర్డినేటర్ చెరుకూరి రాజులు మాట్లాడుతూ... ప్రవీణ్ పగడాల మరణం సాధారణమైంధి కాదని, అది ముమ్మాటికీ హత్యేనని అన్నారు. ఆయన మరణించి ఇన్ని రోజులు కావోస్తున్నా ఇంతవరకు పోస్టుమార్టం రిపోర్టు రాలేదన్నారు. పాస్టర్ ప్రవీణ్ పగడాల రాజమండ్రి ప్రాంతంలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన విషయం యావత్ క్రైస్తవ సమాజాన్ని దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. వారి మరణం అనేక అనుమానాలకు తావుతీస్తుందని, సమగ్ర విచారణ జరిపించి నిజాలు క్రైస్తవ లోకానికి వెల్లడి చేయాలని డిమాండ్ చేశారు. భారతదేశ ప్రజాస్వామ్య లౌకిక దేశమని ఇక్కడ ఎవరు ఏ మతాన్ని అయినా స్వీకరించవచ్చు, అలాగే ఎవరి మత బోధనలు వారు చేసుకోవచ్చు, ఎవరినైనా కించపరిచే విధంగా వ్యాఖ్యాలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి తప్ప హత్య చేసే హక్కు ఎవరిచ్చారని ప్రశ్నించారు. మనకు న్యాయస్థానలు ఉన్నాయని, ఈ విధమైన హత్యల చర్యలు మంచివి కావని, ఇలాంటి వాటిని ప్రభుత్వాలు ప్రోత్సహించకూడదని, మతోన్మాదాన్ని అంతం చేయాలని, పాస్టర్ ప్రవీణ్ కుమార్ పగడాల మృతి పట్ల క్రైస్తవ సమాజం దిగ్భ్రాంతికి గురైందని, ప్రభుత్వాలు ఈ మరణంపై సమగ్ర విచారణ చేసి, హత్య లేక ప్రమదామా, నివృత్తి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. అతని మృతిపట్ల కర్రలతో కొట్టినట్లు బూటు కాళ్ళతో కొట్టినట్లు గుర్తులు ఉన్నట్లు పరిశీలనలో తేలిందన్నారు. ఇలాంటి జరగకుండా ఒక వేళ అది హత్య అయితే నిందితులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. క్రైస్తవులపై జరుగుతున్న దాడులను అరికట్టాలన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ పాస్టర్స్ అసోసియేషన్ కమిటీ కార్యదర్శి దేవకుమార్, పాస్టర్స్ ప్రకాష్, కరుణాకర్, రవికుమార్, సంజీవ, పి.క్రిస్టఫర్, అజయ్ కుమార్, జైరాజ్, జయకుమార్, సైమన్ పీటర్, వివిధ సంఘాల క్రైస్తవ సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి వేడుకలు

- సర్వాయి పాపన్న చిత్రపటానికి పూల మాలవేసిన కలెక్టర్
- బహుజన రాజ్యాన్ని స్థాపించి మొట్టమొదటి వ్యక్తి పాపన్న
- పోరాట యోధుల ప్రతిమలను ఆదర్శంగా తీసుకోవాలి
- జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 2 నగర నిజం:బడుగు బలహీనవర్గాలు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట పటిమను ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు.బుధవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. బహుజన రాజ్యాన్ని స్థాపించిన మొట్ట మొదటి మహా యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సాధారణ కుటుంబంలో జన్మించి పశువుల కాపరిగా, గీతా కార్మికుడిగా తన ప్రస్థానంలో భాగంగా అణచివేత, వివక్షకు వ్యతిరేకంగా పోరాటం సలిపిన మహాయోధుడని అన్నారు. ఎటువంటి అండదండలు లేకుండా బడుగు కులాలను ఏకం చేసి భూస్వాములు, మొగల్ లు శిస్తుల రూపంలో పన్నుల వసూల్ల పేరుతో ప్రజలను పీడిస్తున్న క్రమంలో వారికి అండగా నిలిచి పోరాటం చేశారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, డిబీసీడిఓకె ఉపేందర్, ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి అధికారులు మల్లేశం, కమలాకర్ రెడ్డి, డిపిఓ జయసుధ, డిఎంహెచ్ వెంకటరమణ, మిషన్ భగీరథ ఇఇ చల్మారెడ్డి, జిల్లా ఏబీసీడిఓ భీమరాజు, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బలహీన వర్గాలను ఏకం చేసిన ఘనత ' పాపన్న గౌడ్ దే '

- సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు కృషి చేయాలి
- రంగారెడ్డి జిల్లా రెవెన్యూ అధికారి సంగీత
- ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ 315వ వర్ధంతి



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 2 ( నగరనిజం ) : బడుగు, బలహీన వర్గాలకు ఏకం చేసిన ఘనత సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ దేనని జిల్లా రెవెన్యూ అధికారి సంగీత అన్నారు. బుధవారం సర్దార్ సర్వాయి పాపన్న 315వ వర్ధంతి సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని బీసీ సంక్షేమ శాఖ కార్యాలయంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత ముఖ్య అతిధిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి సర్దార్ సర్వాయి పాపన్న చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ సంగీత మాట్లాడుతూ... సర్దార్ సర్వాయి పాపన్న తెలంగాణ వీరుడు, తెలంగాణ ప్రజల ఆత్మగౌరం అన్నారు. తెలంగాణలో మొగలాయి విస్తరణను తొలిసారిగా అడ్డుకున్నది సర్దార్ సర్వాయి పాపన్న అని అన్నారు. అతి సామాన్యమైన జీవితం నుంచి అత్యంత ఉన్నత స్థాయికి ఎదిగిన వ్యక్తి అని, కల్లుగీత కార్మికుడైన సర్దార్ సర్వాయి పాపన్న సైన్యాన్ని సమకూర్చుకుని, రాజులను ఎదిరించి, యుద్ధాలు చేసి, రాజ్యాలను స్థాపించి, పరిపాలించడం చరిత్రలో ఓ అరుదైన విషయం అని అన్నారు. సర్వాయి పాపన్న యాదృచ్చికంగా జరిగిన ఓ ఘటన నుంచి సొంత సైన్యాన్ని సమకూర్చుకుని మొఘలాయిలను ఎదురించిన మొట్టమొదటి తెలంగాణ రాజు సర్దార్ సర్వాయి పాపన్న అని, ఆ తర్వాత 33 రాజ్యాలను స్థాపించాడన్నారు. జీవించినన్ని రోజులూ రాజుగానే జీవించాడన్నారు. అలాంటి అద్భుత వ్యక్తి మన తెలంగాణ ప్రజలందరికీ ఆదర్శ ప్రాయుడని ఆమె అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి బి. కేశురాం, కలెక్టరేట్ ఏఓ సునీల్, సహాయ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారులు పి.రమేష్, వై. మాధవ రెడ్డి, కులసంఘం నేతలు బోయపల్లి సుధాకర్ గౌడ్, నర్సింహా గౌడ్, బండి రాజు గౌడ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న 315 వర్ధంతిలో పాల్గొన్న ప్రముఖులు..





శేరిలింగంపల్లి –నగరనిజం/న్యూస్ బహుజన చక్రవర్తి శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వ వర్ధంతి సందర్భంగా మియాపూర్ డివిజన్ పరిధిలోని ఆల్విన్ ఎక్స్ రోడ్డు వద్ద గల శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి ఎం.బి.సి చైర్మన్ జేరిపేటి జైపాల్ , కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్ , శ్రీ దొడ్ల వెంకటేష్ గౌడ్ ,సీనియర్ నాయకులు శ్రీ రఘునాథ్ రెడ్డి , గౌడ సోదరులతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని పూలమాల వేసి ఘన నివాళులర్పించిన పి.ఎ.సి ఛైర్మన్ ఆరెకపూడి గాంధీ ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం అసమానం మొట్టమొదటి బహుజన వీరుడు, బహుజన చక్రవర్తి ,బహుజన నాయకుడు అయినా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళు లర్పిస్తున్నాను అని ,ఆయన జీవితం ఎంతో మందికి స్ఫూర్తిదాయకం అని పి.ఎ.సి చైర్మన్ గాంధీ కొనియాడారు. శతాబ్దాల కిందటే రాచరిక నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పేద ప్రజలను సంఘటితం చేసి రాజకీయ , సామాజిక సమానత్వమే మూల సూత్రంగా గోల్కొండ ఏలిన బహుజన చక్రవర్తి సర్వాయి పాపన్న జీవితం అసమానం అని గాంధీ కొనియాడారు.సామాన్యులనే సైనికులుగా మార్చి భువనగిరి కోటనే కాదు ఏకంగా గోల్కొండ కోటనే కొల్లగొట్టిన సర్వాయి పాపన్న జీవితం అందరికి ఆదర్శమని , భారత దేశాన్ని పాలించే మొఘల్ చక్రవర్తులు పాపన్న పై దాడి చేస్తే సమాన్యుల్లో స్ఫూర్తిని నింపి మొఘల్ సైన్యాన్ని ఓడించడే తప్ప పాపన్న ఎక్కడ లొంగలేదు అని గాంధీ అన్నారు.సమాజంలో జరిగే దురాగతాలను గమనించి గోల్కొండ కోటపై బడుగువారి జెండాను ఎగురవేయాలని నిర్ణయించి ఆ దిశగా ప్రస్థానం ప్రారంభించాడు. అయితే పాపన్నకు ఎలాంటి వారసత్వ నాయకత్వం కాని, ధనంకాని, అధికారం కాని లేవు. గెరిల్ల సైన్యాన్ని తయారు చేసి, ఆ సైన్యం ద్వారా మొగలు సైన్యం పై దాడి చేసి, తన సొంత ఊరు ఖిలాషాపూర్ ని రాజధానిగా చేసుకొని, 1675 లో సర్వాయి పేటలో తన రాజ్యాన్ని స్థాపించాడు. అతని తరపున పోరాడటానికి గెరిల్ల సైన్యాన్ని పెద్ద సంఖ్యలో ప్రజలను పెంచగల సామర్థ్యం అతని 10,000, 12,000 విస్తృతంగా పెంచడానికి అవసరమైన సంఖ్యకి సాక్ష్యం.పాపన్న ఛత్రపతి శివాజీకి సమకాలికుడు. శివాజీ ముస్లింల పాలన అంతానికి మహారాష్ట్రలో ఎలాగైతే పోరాడాడో, పాపన్న కూడా తెలంగాణాలో మొఘల్ పాలన అంతానికి పోరాడారు. 1687 – 1724 వరకు అప్పటి మొగల్ చక్రవర్తి ఔరంగజేబు సైన్యానికి వ్యతిరేకంగా పోరాడాడు. పాపన్న ఒక్కో ప్రాంతాన్ని ఆక్రమించి విజయ దుర్గాలు నిర్మించాడు. 1678 వరకు తాటికొండ, వేములకొండలను తన ఆధీనంలోకి తెచ్చుకొని దుర్గాలను నిర్మించాడు.ఒక సామాన్య వ్యక్తి శతృదుర్భేద్యమైన కోటలను వశపర్చుకోవడం అతని వ్యూహానికి నిదర్శనం. సర్వాయిపేట కోటతో మొదలుపెట్టి దాదాపు 20 కోటలను తన అధీనంలోకి తెచ్చుకున్నాడు. అతని ఆలోచనలకు బెంబేలెత్తిన భూస్వాములు, మొగలాయి తొత్తులైన నిజాములు, కుట్రలు పన్ని సైన్యాన్ని బలహీనపర్చారు. 1700 – 1705 మధ్యకాలంలో ఖిలాషాపురంలో మరొక దుర్గం నిర్మించాడు. ఒక్కో మెట్టు ఎక్కుతూ దాదాపు 12 వేల సైనికులను సమకూర్చుకొని ఎన్నో కోటలను జయించి చివరకు గోల్కొండ కోటను స్వాధీనపర్చుకొని 7 నెలలపాటు అధికారం చెలాయించాడు. తెలంగాణలో మొగలాయి విస్తరణను తొలిసారిగా అడ్డుకున్నది సర్వాయి పాపన్నే. అతని సామ్రాజ్యం తాటికొండ, కొలనుపాక, చేర్యాల నుండి కరీంనగర్ జిల్లా లోని హుస్నాబాద్, హుజూరాబాద్ వరకు విస్తరించింది. పాపన్న ముస్లిం మతానికి చెందిన ఒక స్త్రీని వివాహం చేసుకున్నాడు. ఆమె భువనగిరి కోట ఫౌజ్దార్ (మిలిటరీ గవర్నర్) సోదరి. భువనగిరి కోటను రాజధానిగా చేసుకొని అతను ముప్పై సంవత్సరాలు పరిపాలించాడు. జానపద కళాకారులు తరతరాలుగా 3, 4 వందల ఏండ్లు గడిచినా, జానపద కథలలో పాపన్న చరిత్ర ఇప్పటికీ స్థానికంగా పాడతారు. జానపద, భాషా శాస్త్రాన్ని అధ్యయనం చేసిన సందర్భంలోనే చాలా సాక్ష్యాలు సేకరించబడ్డాయి. పాపన్న ఒక సాధారణ గౌడ కుటుంబం నుండి వచ్చిన వాడు కనుక అతనికి ప్రజల కష్టనష్టాలన్నీ తెలుసు. అందుకే పాపన్న రాజ్యంలో పన్నులు లేవు. ఖజానా కొరకు అతను జమిందార్, సుబేదార్లపై తన గెరిల్ల సైన్యంతో దాడి చేయించేవాడు. పాపన్న అనేక ప్రజామోద యోగ్యమైన పనులు చేసాడు. అతని రాజ్యంలో సామజిక న్యాయం పాటించేవాడు. తాటి కొండలో చెక్ డాం నిర్మించాడు. అతను ఎల్లమ్మకు పరమ భక్తుడు కావున హుజురాబాద్ లో ఎల్లమ్మ గుడి కట్టించాడు. అది రూపం మారినా నేటికీ అలానే ఉంది అని పి.ఎ.సి చైర్మన్ గాంధీ అన్నారు.శేరిలింగంపల్లి గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు దొంతి లక్ష్మీనారాయణ గౌడ్, ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి పుట్ట వినయ్ కుమార్ గౌడ్, యువజన విభాగం అధ్యక్షులు బాలింగ్ గౌతమ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి లీలానంద గౌడ్, కోశాధికారి నిమ్మల ధాత్రినాథ్ గౌడ్, గౌడ సంఘం ప్రముఖులు పి అశోక్ గౌడ్, యాదగిరి గౌడ్, కరుణాకర్ గౌడ్, రాచమల్ల ఓం ప్రకాష్ గౌడ్, నిమ్మల ఆనంద్ గౌడ్, మూల అనిల్ గౌడ్, ఏకాంత్ గౌడ్, లింగం గౌడ్, మల్లేష్ గౌడ్, రాములు గౌడ్, వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, వీరేందర్ గౌడ్, పవన్ గౌడ్, సాయికుమార్ గౌడ్, జగన్ గౌడ్, గణేష్ గౌడ్ మరియు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ ,చాంద్ పాషా, జహీర్, మల్లేష్ గౌడ్, మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభావంగా జరిగిన సిరూర్ మచ్చూరి సురేఖ పెండ్లి.



(నగర నిజం )సంగారెడ్డి జిల్లా రాయికోడ్ేమండలం సిరూర్ గ్రామ మచ్చూరి సురేఖ చీన్న నిరుపేద కుటుంభం 1అంచాలంచెలుగా ఎన్నో అష్ట కష్టాలు పడుతూ తన కుటుంబాన్ని పోషించి తన గొప్పా పేరు సంపాదించినా వ్యక్తి అందరితో కలుపుగోలుగా వుంటూ అందరు నవలే అన్ని పెండ్లి చేసుకోకుంట కొన్ని సంవత్సరాల నుండి వాలా అమ్మ నాన బాగుండాలి అని తన కు వచ్చే జీతంలో కూడా వాలా ఫ్యామిలోకి సంతోషంగా చూసుకున్న గొప్ప వ్యక్తి మజ్కూరి సురేఖ ఆమె పెళ్లి బాచుపల్లి శివారులో గల సంగమేశ్వర్ టెంపుల్ లో అంగరంగ వైభవంగా పెళ్లి జరిగింది ఆమె పెళ్లికి వివిధ గ్రామాల అభిమానులు బంధుమిత్రులు వేల సంఖ్యలో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి పెళ్లిరోజు శు భాకాంక్షలు తెలిపారు ఈ యొక్క కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు షాపురం శివకుమార్, టి వై జె యఫ్ సంగారెడ్డి జిల్లా జర్నలిస్ట్ సంఘం ఉపాధ్యక్షుడు బోయిని శేఖర్ ముదిరాజ్ మత్స్యకార సొసైటీ చైర్మన్ పుట్టిదత్తు,రాము,నాయిబ్రాహ్మణశివ, అక్కి వివిధ గ్రామాల ప్రముఖులు బంధుమిత్రులు భారీగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి భోజన తాంబూలాల స్వీకరించి వెళ్లారు యొక్క పెళ్లికి హాజరైన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపిన పెళ్లికూతురు శిరురు మచ్చుకూరి సురేఖ

# తెలంగాణ ఓపెన్ స్కూల్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించండి- అదనపు కలెక్టర్ పి అమరేందర్



నాగర్ కర్నూల్ (మార్చి 2 నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) తెలంగాణ ఓపెన్ స్కూల్ పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ పి అమరేందర్ తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లాలో ఏప్రిల్ 20 నుంచి 26 వరకు జరగబోయే తెలంగాణ సార్వత్రిక ఇంటర్మీడియట్, పదోతరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు బుధవారం అదనపు కలెక్టర్ పి అమరేందర్ తన ఛాంబర్లో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి తగు సూచనలు ఇచ్చారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంతో పాటు అచ్చంపేట, కొల్లాపూర్, కల్వకుర్తి పట్టణాల్లో మొత్తం ఎనిమిది సెంటర్లను ఏర్పాటు చేశామని, ఓపెన్ స్కూల్ ఎస్ఎస్సీకి సంబంధించి 4 సెంటర్లలో 404 మంది విద్యార్థులు, అలాగే ఇంటర్మీడియట్ 4 సెంటర్లలో 736 మంది విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నారన్నారు.అలాగే ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలకు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన 1 పరీక్షా కేంద్రంలో 307 మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు తెలిపారు. ఆయా పరీక్షల పూర్తి ఏర్పాట్లను ఆయా మునిసిపల్ కమిషనర్లు పర్యవేక్షించాలని ఆయన ఆదేశించారు. అధికారులందరు పరీక్షలను సమర్ధవంతంగా నిర్వహించాలని సూచించారు.సాధారణంగా అన్ని పరీక్షల మాదిరిగానే సార్వత్రిక పరీక్షలకు కూడా అవే నిబంధనలు వర్తిస్తాయని, అధికారులందరూ తప్పనిసరిగా పరీక్షల నిబంధనలు పాటించాలని పరీక్షా కేంద్రాల్లోకి సెల్ఫోన్లకు అనుమతి లేదని తెలిపారు.తెలంగాణ ఓపెన్ స్కూల్ పరీక్షలు ఏప్రిల్ 20 నుండి 26వ తేదీ వరకు ప్రతిరోజు ఉదయం 9 నుండి 12 మధ్యాహ్నం వరకు పదోవతరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులకు మరియు మధ్యాహ్నం సెషన్ మధ్యాహ్నం 2:30 నుండి 5:30 వరకు ఇంటర్మీడియట్ రెండోవ సంవత్సరం విద్యార్థుల థియరీ పరీక్షల తరువాత, ప్రాక్టికల్ పరీక్షలు ఏప్రిల్ 26 నుండి మే 3, 2025 వరకు జరుగుతాయని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, జిల్లా పరీక్షల నిర్వహణ అధికారి రాజశేఖర్ రావు, జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ శివకుమార్, ఆయా మున్సిపాలిటీల మున్సిపల్ కమిషనర్లు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్వతంత్ర భారతదేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో ఇంత గొప్ప పథకం అమలు కాలేదు

- దేశంలో మొట్టమొదటిసారిగా ఆహార భద్రత చట్టాన్ని సోనియా గాంధీ గారు తీసుకొచ్చారుహుజూర్ నగర్ లో పథకాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి గారు
- .సన్నబియ్యం పంపిణీ చరిత్రలో నిలిచిపోయే పథకం.శ్రీమంతులే కాదు పేద ప్రజలు సన్న బియ్యంతినాలి
- రాష్ట్రంలోని 3.10 కోట్ల మందికి చేకూరుతున్న లబ్ధి.
- సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టిన రాష్ట్ర ప్రభుత్వం.



(నగర నిజం )ఆందోల్ నియోజకవర్గం రాయికోడ్ మండలం ధర్మాపూర్ గ్రామంలో ఈరోజు రేషన్ షాప్ లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ పటేల్ గారు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు శ్రీ దామోదర రాజనర్సింహ గారి ఆదేశాల మేరకు ప్రారంభించారు,ప్రవీణ్ పటేల్ మాట్లాడుతూ ఒకనాడు తెల్లన్నం అంటేనే తెల్వకుండే పండగ పూటనే తినేది నేడు ప్రతీ పేదవాడికి మూడుపూటలా అన్నం పెట్టాలని శ్రీమంతుడే కాదు ప్రతీ పేదవాడు సన్న బియ్యం తినాలని ప్రజా ప్రభుత్వం ఈరోజు నుండి రాష్ట్ర వ్యాప్తంగా కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు దేశంలో మొట్టమొదటిసారిగా ఆహార భద్రత చట్టాన్ని సోనియా గాంధీ గారు తీసుకొచ్చారన్నారు,ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ ఖదీర్,గ్రామ యూత్ అధ్యక్షుడు పాండురంగ రెడ్డి,సీనియర్ నాయకులు శాంత కుమార్,వెంకట్ రెడ్డి,ఉస్మాన్,ఖజమీయ, చాంద్ సాబ్,వహీద్ అలి,ఫక్కిర్ మునిరోద్దీన్,గొల్ల మల్లయ్య,బస్వరాజు, నాజిమ్, అమ్రోద్దీన్,గ్రామస్తులు పాల్గొన్నారు

# హెచ్ సి యు భూమి అమ్మకాన్ని ప్రభుత్వం విరమించుకోవాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి బూరుగు కృష్ణారెడ్డి




చౌటుప్పల్ ఏప్రిల్ 2 (నగర నిజం) : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల మీద, యూనియన్ నాయకుల మీద పోలీసుల నిర్బంధాన్ని కండిస్తూ చౌటుప్పల్ సిపిఎం మండల మున్సిపల్ కమిటీల ఆధ్వర్యంలో హైవే రోడ్డు మీద నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కృష్ణారెడ్డి మాట్లాడుతూ అరెస్టులను త్రీవంగా ఖండిస్తున్నామని అన్నారు. హెచ్.సీ. యు భూముల రక్షణ కోసం సిపిఎం, డివైఎఫ్ఐ,ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం రోజున నిర్వహిస్తున్న ధర్నాకు వెళ్లకుండా ముందస్తుగా సిపిఎం డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ నాయకులను మండల వ్యాప్తంగా ఎక్కడికక్కడ సిపిఎం డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ నాయకత్వాన్ని అక్రమంగా అరెస్టు చేయడాన్ని అన్ని వర్గాల ప్రజలు,ప్రజాస్వామ్యవాదులు వ్యతిరేకించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి కోరారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పోరాటాల మీద, నాయకుల మీద నిర్బంధం పెరిగిందని వారు విమర్శించారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ అనేక మాయ మాటలు చెప్పారని ఇప్పుడు అధికారం చేపట్టాక గత ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు ఈ ప్రభుత్వం అనుసరిస్తుందని విమర్శించారు. తమ ప్రభుత్వ మనుగడ కోసం ప్రభుత్వ భూములను అమ్ముకోవడమెట్లా కరెక్ట్ అని ప్రశ్నించారు. 400 ఎకరాల సెంట్రల్ యూనివర్సిటీ భూమిని అమ్మకానికి పెట్టే ప్రయత్నాలను ప్రభుత్వము ఇప్పటికైనా విరమించుకోవాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని ప్రభుత్వం వెనక్కు తీసుకొని అమ్మకానికి పెట్టిందని ఇప్పటికైనా విశ్వవిద్యాలయానికి కేటాయించిన భూమిని అమ్మకానికి పెట్టవద్దని, యూనివర్సిటీ అభివృద్ధికే వినియోగించాలని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ నాయకత్వంలో గత కొద్ది రోజులుగా విద్యార్థులు పోరాడుతున్నారని అన్నారు. ఉన్నట్టుండి నిన్న పెద్ద ఎత్తున పోలీసులు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తూర్పు క్యాంపస్‌లోకి బుల్డోజర్లతో ప్రవేశించడాన్ని , ప్రభుత్వం ఎంపిక చేసిన 400 ఎకరాల స్థలం దాటి తూర్పు క్యాంపస్ స్థలంలో కూడా చదును చేయడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. అమ్మొద్దని ప్రశ్నిస్తున్నా విద్యార్థులను అరెస్టు చేయడం, పోలీస్ స్టేషన్లల్లో నిర్బంధించారని పైగా మరోసారి ఆందోళన చేయబోమని అంగీకరిస్తూ వీడియో చేస్తేనే విడుదల చేస్తామని ఒత్తిడి చేయడం ఇది అభ్యంతరకరం, అప్రజాస్వామికమని దీనిని అందరూ ఖండించాలని అన్నారు. విద్యార్థుల మీద ఉన్న కేసులను ఉపసంహరించకోవాలని, కృష్ణారెడ్డి డిమాండ్ చేషారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా,సిపిఎం మండల మున్సిపల్ కార్యదర్శిలు గంగాదేవి సైదులు,గోశిక కరుణాకర్, నాయకులు బండారి నరసింహ, చీరక సంజీవరెడ్డి, బోయ యాదయ్య,పొట్ట శీను, ఆకుల ధర్మయ్య,కొండే శ్రీశైలం, రత్నం శ్రీకాంత్, కొంతం శ్రీనివాస్ రెడ్డి, బొడ్డు అంజిరెడ్డి,భారత రాజు, దశరథ,పాషా, చికూరి ఈదయ్య,ఎండి జానీ, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి దిగుళ్ల శీను, మండల నాయకులు చింతల మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# తాగు నీటి సమస్య పరిష్కరించాలని బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా







చౌటుప్పల్ ఏప్రిల్ 2 (నగర నిజం) :భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో త్రాగునీరు సమస్య మీద చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం సమర్పించడం జరిగింది. చౌటుప్పల మున్సిపాలిటీ 20 వార్డులలో మంచినీటి సమస్య చాలా విపరీతంగా ఉన్నది. ఈ విషయము మున్సిపల్ కార్యాలయంలో గతంలో విన్నవించడం జరిగినది. అయినా కానీ ఇంతవరకు సమస్యను పరిష్కరించకపోవడంతో భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మున్సిపాలిటీ మరొక్కసారి పెద్ద ఎత్తున అన్ని వార్డులలోని 500 మంది మహిళలతో చౌటుప్పల మున్సిపాలిటీ ఆవరణ లో గల గాంధీ పార్క్ నుండి బస్టాండ్ మీదుగా చౌటుప్పల్ మున్సిపల్ కార్యాలయం ముట్టడించడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం బార్ షాపుల మీద ఉన్న ధ్యాస ప్రజలకు మంచినీటి సౌకర్యం కల్పించడంలో లేదు. భారతీయ జనతా పార్టీ డిమాండ్ ఏమనగా ఇది ఏప్రిల్ ఆరంభం మాత్రమే మందు వేసవి దృష్టిలో ఉంచుకొని ప్రజలకు త్రాగునీరు సమస్య లేకుండా చేయాలని ఈ యొక్క కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. మిషన్ భగీరథ ద్వారా వచ్చే మంచినీరు 20 వార్డులకు సరఫరా చేయాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది.కావున సంబంధిత మున్సిపల్ అధికారులు ఈ యొక్క సమస్యను త్వరగా పరిష్కరించి ప్రజలకు మంచినీటిని అందించాలని భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మున్సిపల్ శాఖ విన్నవించుకోవడం జరిగింది. త్రాగునీరు సమస్య తీర్చని యెడల భారతీయ జనతా పార్టీ అన్ని వార్డులలోని మహిళలతో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ మునుగోడు ఎమ్మెల్యే అయినటువంటి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పదవుల కోసమే త పిస్తున్నారు తప్ప పని చేయడం లేదు అని దుయ్యబట్టారు. నాకు హెూంశాఖ పదవి వస్తే తప్ప నేను మునుగోడు ప్రజలను కలుసుకోలేను అన్న ధ్యాసలో రాజగోపాల్ రెడ్డి ఉన్నారు.ఎందుకంటే ఎలక్షన్ వచ్చినప్పుడు తప్ప ప్రజా సమస్యల మీద రాజగోపాల్ రెడ్డి ఏప్పుడు దృష్టి సారించలేదు అందువలన పోలీసులు ఉంటే తప్ప నేను మునుగోడు అసెంబ్లీలో తిరగలేను అని మంత్రి పదవి కోసం పాకులాడుతున్నారు. అని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో నల్లగొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి , మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ శ్రీ దూడల భిక్షం గౌడ్ మాట్లాడుతూ మహిళలకు భారతీయ జనతా పార్టీ సముచిత స్థానం కల్పించిందని చౌటుప్పల్ పట్టణంలో ఒక మహిళను బిజెపి పార్టీ అధ్యక్షురాలుని చేసి గౌరవించిందని కొనియాడారు. అందుకే ఈ మహిళలు కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు రమణ గోని శంకరయ్య , మాట్లాడుతూ స్థానిక సమస్యల మీద ధ్యాస పెట్టకుండా ఎమ్మెల్యే తన పదవి వ్యామోహం కోసం పాకులాడుతున్నారు అని అన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు చౌటుప్పల్ ప్రజలకు వాటర్ సమస్య లేకుండా చేయాలి. తప్ప బెల్టు షాపులకు ఇచ్చిన ప్రాముఖ్యత మంచినీటి మీద ఇయ్యాలని స్థానిక ఎమ్మెల్యే కి సూచనలు చేయడం జరిగింది. స్థానిక అధికారులు కల్పించుకొని మంచినీటి సమస్య లేకుండా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ అధ్యక్షులు కైరం కొండ అశోక్, సీనియర్ నాయకులు గుజ్జుల సురేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు , కౌన్సిల్ సభ్యులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి, ముత్యాల భూపాల్ రెడ్డి, ఆలే చిరంజీవి, లింగోజిగూడెం మాజీ సర్పంచ్ శ్రీమతి రామనగోని దీపిక, పాలకూర్ల జంగయ్య గౌడ్, శాగ చంద్రశేఖర్ రెడ్డి, ఉడుగు యాదయ్య గౌడ్, కాసుల వెంకటేశం, రాధారపు సత్తయ్య, కడవేరు పాండు, చిలువేరు దుర్గయ్య, కట్ట కృష్ణ,గోషిక పురుషోత్తం, తడక సురేఖ, గోశిక నీరజ, ఉడుగు విజయలక్ష్మి, ముత్యాల పుష్ప, వనం ధనంజయ, కడారి ఐలయ్య యాదవ్, ఎడ్ల మహేశ్వర్ రెడ్డి, అమృతం దశరథ, బడుగు కృష్ణ,ఉబ్బు ఆంజనేయులు , బుడ్డ సురేష్ ,పాలెం అశోక్, కంచర్ల సరిత,వనం జయశ్రీ, గుజ్జుల సునీత, ఎడ్ల నిర్మల, ఊదరి శారద, భత్తిని విజయలక్ష్మి , బొడ్డు రేణుక, దిండు భాస్కర్, పబ్బు వంశీ, ఉప్మాగుల నాగరాజు, ఊదరి రంగయ్య, శ్రీధర్,ఒరగంటి భాను, వంగాల రామాకాంత్, బూత్ అధ్యక్షులు ఇటుకల దామోదర్ రెడ్డి, బాతరాజు ప్రవీణ్, చేకూరి సాయి, చెరుకు శివ,గోశిక భావన రుషి, బొడ్డు మల్లేశం బొల్లమోని శ్రీశైలం గట్టు మొగలయ్య, కానుగు శేఖర్, కానుగు కొండల్, కడారి ఝాన్సీ, దాసర్ల సత్తమ్మ, ఎర్రగొని ఐలమ్మ, తీగలి నరసమ్మ, ఎర్రగోని పద్మ, వెంకటమ్మ, పెంటమ్మ, కాసోజు సుగుణమ్మ, నవ్య, మాధగోనిజయమ్మ ,జ్యోతి, సత్తమ్మ కంచర్ల శ్రీలత, అండాలు, సత్య ,ప్రసన్న ,మహేశ్వరి, ఉమా ,అశ్విని స్వాతి ,లత, నస్రిన్, యామిని, భాగ్యమ్మ ,రమ, దేవి ,జ్యోతి ,సరిత, రామాంజమ్మ ,మమత, సంపూర్ణ ,పద్మ ,శ్రీలత, శివాని, శిరీష ,లక్ష్మి, ఝాన్సీ, సుమతి, విజయలక్ష్మి, రాధా, వెన్నెల, శశి ,సుగుణమ్మ, జయ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ,ఎస్టీ కేసులో నిందితునికి జీవిత ఖైదు

- జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 2 నగర నిజం : వికారాబాద్ జిల్లా ఎస్సీ ఎస్టీ కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎం. భవానీ 2017లో నమోదైన ఎస్సీ ఎస్టీ కేసులో నిందితుడికి జీవిత ఖైదు మరియు రూ. 15,000 జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీ కె. నారాయణరెడ్డి వెల్లడించారు.


**కేసు వివరాలు**

2017 మార్చి 30న ఉదయం 6 గంటలకు కోట్‌పల్లి గ్రామంలో గుర్తుతెలియని మహిళా శవం కనిపించిందని ఫిర్యాదు అందింది. దొరటి నర్సయ్య గ్రామస్థులతో కలిసి శవాన్ని తన తమ్ముడి భార్య ఆడవమ్మగా గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చాడు. తొలుత అనుమానాస్పద మృతి కేసుగా నమోదు చేసిన పోలీసులు, దర్యాప్తులో ఇది హత్యగా నిర్ధారించారు.దర్యాప్తు అనంతరం నిందితుడిగా ఎర్రగొల్ల మహేశ్ (తండ్రి యాదయ్య, లింగంపల్లి గ్రామం, కోట్‌పల్లి మండలం) ఉన్నట్లు స్పష్టమైంది. అప్పటి వికారాబాద్ డీఎస్పీ శిరీష రాఘవేందర్ నేతృత్వంలో కేసు దర్యాప్తు జరిపి నిందితుడిని అరెస్ట్ చేసి కోర్టుకు నివేదిక సమర్పించారు. వాదోపవాదనలు విన్న స్పెషల్ సెషన్స్ ఎస్సీ ఎస్టీ కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎం. భవానీ నిందితుడికి జీవిత ఖైదు విధిస్తూ తీర్పునిచ్చారు.

**అధికారుల పాత్ర**

ఈ కేసు విచారణలో పబ్లిక్ ప్రాసిక్యూటర్లు ఎస్. ప్రతాప్ రెడ్డి, జి. భద్రాద్రి, అప్పటి వికారాబాద్ డీఎస్పీ శిరీష రాఘవేందర్, అప్పటి ధారూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ జే. ఉపేందర్, ప్రస్తుత వికారాబాద్ డీఎస్పీ ఎన్. శ్రీనివాస్ రెడ్డి, కేసు బ్రీఫింగ్ ఆఫీసర్ శ్రీనివాస్ గౌడ్, సీడీఓ మహేశ్వర్ రెడ్డి కీలకంగా పనిచేశారు. వీరందరిని జిల్లా ఎస్పీ కె. నారాయణరెడ్డి అభినందించారు.

# పోరాట యోధుడు సర్వాయి పాపన్న - షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్-



షాద్నగర్ ప్రతినిధి ఏప్రిల్ 2 నగర నిజం: గౌడ కులస్తుల సంక్షేమం కోసం పోరాడిన మహెూన్నత వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతిని పురస్కరించుకొని ఈ రోజు ఢిల్లీ లోని తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి షాద్ నగర్ ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...17వ శతాబ్దంలో జన్మించిన సర్వాయి పాపన్నగౌడ్ కులవృత్తి చేసుకుంటూ జీవించేవాడని చెప్పారు. తురుష్క, మొగలుల పాలనలో సైనికుల ఆగడాలను ఎదిరించి గౌడ కులస్తుల సంక్షేమం కోసం పోరాడారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్,కొండ సురేఖ, సహచర ఎమ్మెల్యేలు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్,శ్రీహరి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, బీర్ల ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# చేగూర్ గ్రామంలో సీతారాముల ఆలయ ధర్మకర్త మాజీ సర్పంచ్ గురు రాజరావు ఆధ్వర్యంలో

- గర్భగుడికి గజస్తంబం మూలం నందిని విగ్రహ ప్రతిష్ట గ్రామ పెద్దలు గ్రామస్తులు



షాద్నగర్ ప్రతినిధి ఏప్రిల్ 2 నగర నిజం నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామంలో సీతారాముల ఆలయ ధర్మకర్త మాజీ సర్పంచ్ గురు రాజరావు ఆధ్వర్యంలో ఈరోజు బుధవారం నాడు శివపార్వతుల కళ్యాణం ఆలయంలో నందిని గజస్తంభం ప్రతిష్ట వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, రియల్ ఎస్టేట్ వ్యాపారి సర్వోత్తమ్ రెడ్డి, ఏం మంజన్ గౌడ్, మంకాల శ్రీశైలం, పబ్బే నరేందర్, పాల్గొని విగ్ర వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య శెట్టి, ఆవుల శివశంకర్, సాలయ్య, బుగ్గ నరసింహ, గునుగుర్తి రాజశేఖర్, కావలి భీమయ్య, భజన మండలి కమిటీ సభ్యులు కావలి నరసింహ, మంగలి చంద్రమౌళి, ఎర్రోళ్ల జంగయ్య, అన్నారం రాజు గౌడ్, సోల్పేట శేఖర్ గౌడ్, రేనట్ల శ్రీనివాస్ గౌడ్, ఆవుల బుగ్గేష్, మారేపల్లి అంజి, మంగళ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీసీతారాముల కళ్యాణానికి ఎమ్మెల్యే గాంధీని ఆహ్వానించిన కృషి నగర్ బి బ్లాక్ కమిటీసభ్యులు.





శేరిలింగంపల్లి నగర నిజం న్యూస్.. సీతారాముల కల్యాణ మహెూత్సవానికి శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీని కృషినగర్ బి బ్లాక్ కమిటీ సభ్యులు బుధవారం రోజున ఆయన నివాసంలో కలిసి వారిని ఆహ్వానించారు. మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ కు ఆహ్వానం అందించారు. శ్రీ సీతా రాముల కళ్యాణ మహెూత్సవం కి హాజరై స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని ఆకాక్షించారు. కాలనీలో మొదటి సారిగా స్వామి వారి కళ్యాణం నిర్వహిస్తున్నామని కమిటీ సభ్యులు తెలియజేశారు.ఉదయం 6 గం నుండి పూజ కార్యక్రమాలు చేపడుతున్నామని,అలాగే మధ్యాహ్నం 12 గంటలకి అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కాలనీ వాసులు పిలుపునిచ్చారు.ఆహ్వానించినా వారిలో బి బ్లాక్ సభ్యులు అధ్యక్షులు గున్నాల అనిల్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి సిద్దన్నగారి యాదవరెడ్డి, కార్య నిర్వహణ కార్యదర్శి వెంకట్ రాములు, ఉపాధ్యక్షులు సాయి రెడ్డి, సురేష్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ పరమేష్, కోశాధికారి శరత్ కుమార్, మాల కొండయ్య, పవన్ కుమార్, సంతోష్ కుమార్, ఆదినారాయణ, శ్రీనివాసులు, గోపాలకృష్ణ, ఉదయ్, హరి కృష్ణ, కిరణ్ , వికాస్ జి తదితరులు పాల్గొన్నారు.

# ది మాస్టర్ మైండ్ పాఠశాలలో యూకేజీ విద్యార్థుల ఘనంగా పట్టభద్రుల దినోత్సవం





హయత్ నగర్ / నగరనిజం: హయత్ నగర్ సమీపంలోని కృష్ణవేణి దవాఖాన వెనుక వైపు బస్సు డిపో రహదారి వద్ద రాఘవేంద్ర నగర్ లోని ది మాస్టర్ మైండ్ పాఠశాలలో పై చిన్నారుల పట్టభద్రుల దినోత్సవం ఉత్సాహంగా జరిగింది.ఈ కార్యక్రమానికి పాఠశాల అధ్యక్షుడు రాజు సంగని ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పిల్లలకు విద్య అత్యంత శక్తివంతమైన ఆయుధమని, ప్రాథమిక స్థాయి నుంచే వారికి నాణ్యమైన బోధన అందించాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులపై ఉంటుందని తెలిపారు. నేటి విద్యార్థులు భవిష్యత్తులో వైద్యులు, ఇంజినీర్లు, శాస్త్రవేత్తలు, నాయకులుగా ఎదగాలంటే చిన్నతనం నుంచే పట్టుదల, క్రమశిక్షణ, సమర్పణాభావాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ప్రధానోపాధ్యాయురాలు కే.సంధ్యారాణి మాట్లాడుతూ, పిల్లలు ఈ స్థాయికి చేరుకోవడానికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సహకారం ఎంతో కీలకమని తెలిపారు. పాఠశాల తరఫున పిల్లలకు ఉత్తమ విద్య అందించేందుకు అన్ని సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. చిన్నారుల ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి తమ ప్రతిభను ప్రదర్శించారు. చిన్నారుల గానం, నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. పట్టభద్రుల ధృవపత్రాలను అందుకున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొని వేడుకను మరింత ఘనంగా చేశారు.

# చరిత్రలో నిలిచి పోయే పథకం సన్న బియ్యం పంపిణీ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జే సుదర్శన్ గౌడ్, వైస్ చైర్మన్ కౌన్సిలర్



షాద్నగర్ ప్రతినిధి ఏప్రిల్ 2 నగర నిజం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం నడుస్తుందని ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియమ్మ, రాహుల్ గాంధీ ఆలోచనలతో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ రంగాలలో సువర్ణ పాలన అందిస్తున్నారనీ గ్రామ కాంగ్రెస్ నాయకులు తెలిపారు. కొత్తూరు మున్సిపాలిటీ కేంద్ర పరిధిలోని స్టేషన్ తిమ్మాపూర్ గ్రామంలో బుధవారం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. పేదలు కూడా సంపన్నులతో సమానంగా సన్న బియ్యం తినే విధంగా సన్న బియ్యంను అందించాలనే గొప్ప ఆలోచన సీఎం రేవంత్ రెడ్డి చేసి ఉగాది పర్వదినాన పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని,భారతదేశంలో ఇటువంటి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిన మొదటి రాష్ట్రం తెలంగాణ అని అన్నారు తెలంగాణ ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ఉచిత సన్న బియ్యం పంపిణీని ప్రారంబించిందని అన్నారు. తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న బిపిఎల్ కుటుంబంలోని ప్రతి సభ్యునికి దొడ్డు బియ్యం బదులుగా ఆరు కిలోల సన్న బియ్యం లభిస్తాయని తెలిపారు. సోనియాగాంధీ జాతీయ ఆహార భద్రతా చట్టం తెచ్చినందుకు, ఆమెను “పేదలకు అన్నం పెట్టిన తల్లి అని ప్రశంసించారు. ఆహార భద్రత కార్డు కలిగిన ప్రతి లబ్ధిదారుడికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని స్టేషన్ తిమ్మాపూర్ గ్రామంలో రేషన్ షాపులో గ్రామ కాంగ్రెస్ పార్టీ నేతల ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి, కొత్తూరు మున్సిపల్ వైస్ చైర్మన్ డోలి రవీందర్, కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్, కౌన్సిలర్ చంద్రకళ రాజేందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కర్రోల సురేందర్, చిలుక మారి నరసింహ, గ్రామస్తులు మహిళలు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మెయినాబాద్ మండల భజరంగ్ దళ్ నూతన కమిటీ ఎన్నిక



మొయినాబాద్,02(నగర నిజం): వ్యక్తి నిర్మాణం.. సమాజ హితం కోసం పనిచేయాలని విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ పాలమూరు విభాగ్ సంయోజక్ గూడెం రమేష్ పేర్కొన్నారు. విశ్వహిందూ పరిషత్, భజ్ రంగ్ దళ్ అధ్వర్యంలో మెయినాబాద్ మండల భజరంగ్ దళ్ నూతన కమిటీని బుధవారం ఎనుకున్నారు. ఈ కార్యక్రమంలో గూడెం రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ వ్యక్తి నిర్మాణం.. సమాజ హితం, సనాతన ధర్మ పరిరక్షణ కోసం పనిచేయాలని సూచించారు. హిందూ ధర్మంపై జరుగుతున్న దాడులను అరికట్టాలని అందరూ ఐక్యంగా ఉండాలని చెప్పారు. ప్రతి ఒక్కరూ సనాతన ధర్మ పరిరక్షణ కోసం పనిచేయాలని సూచించారు. దేశ రక్షణలో ప్రతి ఒక్కరూ బాగస్వాములవ్వాలని సూచించారు. భజరంగ్ దళ్ మండల సంయోజక్(అధ్యక్షుని)గా విజయ్ పాండు, సహ సంయోజాక్ శ్రీధర్, శ్రావణ్, విద్యార్థి ప్రముఖ్ గా సాయికోటి, నితిన్, బిందు కిరణ్, సురక్ష ప్రముఖ్ శివకుమార్, బలోపాసన ప్రముఖ్ శివయాదవ్, సాప్తాహిక్ మిలన్ ప్రముఖ్ భరత్ యాదవ్, గోరక్ష ప్రముఖ్ నరేందర్ రెడ్డి, శ్రీనివాస్లను మండల నూతన కమిటీలో ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో భజ్ రంగ్ దళ్ అనంతగిరి జిల్లా సహ ప్రముఖ్ రమేష్ చారి, విశ్వహిందూ పరిషత్ గో సురక్ష ప్రముఖ్ కాసుల సురేష్ గౌడ్, మండల పూర్వపు భజ్ రంగ్ దళ్ కార్యకర్తలు పాలోన్నారు.

## సన్న బియ్యం నిరుపేదల ఆత్మగౌరవ పథకం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలకృష్ణారెడ్డి



మొయినాబాద్,02(నగర నిజం):సన్న బియ్యం నిరుపేదల ఆత్మగౌరవ పథకం అని. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలకృష్ణారెడ్డి పేర్కొన్నారు. మండలం లోని కనకమామిడి గ్రామంలో రేషన్ లబ్దిదారులకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో బుధవారం ఆయన పాల్గొని లబ్దిదారులకు బియ్యం పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతీష్ఠాత్మకంగా చేపట్టిన చరిత్రలో నిలిచిపోతుందన్నారు. అప్పట్లో దొడ్డు బియ్యం ఇస్తే వాడుకునే పరిస్థితి ఉండేది.. కాదని సన్నబియ్యంతో పేదల ఆకలి తీరుతుందన్నారు. సన్న బియ్యం పథకం నిరుపేదల ఆత్మగౌరవ పథకమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు మర్రి రవిందర్రెడ్డి మాజీ సర్పంచ్లు జనార్ధన్రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు ఆలూరి రాములు, డీలర్ అనంతరెడ్డి రేషన్కార్డు లబ్దిదారులు పాల్గోన్నారు.

## నేడు తాండూర్‌లో సన్నబియ్యం పంపిణీకి ముహుర్తం ఖరారు....

- ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి చేతుల మీదుగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం



నగర నిజం తాండూర్ ప్రతినిధి ఏప్రిల్ 3:::::వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గంలో నేడు సన్నబియ్యం పంపిణీకి ఏర్పాట్లు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రేషన్ లబ్దిదారులకు సన్నబియ్యం పంపిణీ చేయాలని ప్రతిష్టాత్మక నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా గురువారం రోజు తాండూరు నియోజకవర్గంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమానికి ఏర్పాట్లు చేశారు .ఈ కార్యక్రమానికి తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. ఉదయం 10-30గంటలకు పట్టణంలోని 8వ వార్డు రాజీవ్ కాలనీలో, 11గంటలకు పాత తాండూరు వార్డు నెంబర్ 17లో, 11-30గంటలకు తాండూరు మండలం చెనెష్పూర్ గ్రామంలో, మధ్యాహ్నం 12-30గంటలకు గౌతాపూర్ గ్రామంలో, 1-30గంటలకు పెద్దేముల్ మండల కేంద్రంలో, 2-30గంటలకు పెద్దేముల్ మండలం జనగాం గ్రామంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి చేతుల మీదుగా రేషన్ లబ్దిదారులకు సన్నబియ్యం పంపిణీ చేయనున్నారు.



## కలెక్టర్ హావేలీఘన్పూర్ సన్న బియ్యం పంపిణీ రేషన్ షాప్ పరిశీలన

**మెదక్ బ్యూరో/ నగర నిజం: కలెక్టర్ హావేలీఘన్పూర్ సన్న బియ్యం పంపిణీ రేషన్ షాప్ పరిశీలన .**

## శబరిమల బయలుదేరిన కొత్తూరు ఉమ్మడి మండలం మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, సింగిల్ విండో చైర్మన్ గొల్లపల్లి అశోక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సిద్దాపూర్ శేఖర్ రెడ్డి,

## అయ్యప్ప మాల ధరించి స్వామి వారి విగ్రహ ప్రతిష్ట



షాద్నగర్ ప్రతినిధి ఏప్రిల్ 2 నగర నిజం కొత్తూరు నందిగామ మండల వివిధ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయం కొరకు అయ్యప్ప మాల ధరించి స్వామి వారి విగ్రహ ప్రతిష్ట వేడుకలు ఘనంగా నిర్వహించి అనంతరం ఈరోజు బుధవారం నాడు ఇరుముడి కట్టుకొని శబరిమల బయలుదేరిన మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, మరియు ఆనంద్ గౌడ్, గురుస్వాములు బంటారం సుదర్శన్ గౌడ్, బుయ్యని మల్లేష్ గౌడ్, దేపల్లె అశోక్ గౌడ్, దెపల్లె కుమార్ స్వామి గౌడ్, ఎల్లారం శేఖర్ రెడ్డి, కొత్తూరు నాగరాజ్ చారి, సోమ్లా నాయక్, వడ్ల శ్రీనివాస్ చారి, కొమ్ము కృష్ణ, కిరణ్ గుప్తా, నరసింహ గౌడ్, జగ్గ కుమార్, సెట్టింగ్ నరసింహ గౌడ్, నీరటి శివకుమార్, సురేందర్, చంద్రపాల్ రెడ్డి, ఎలక్ట్రిషన్ బాలు గౌడ్, మాదారం చంద్ర మహేష్ గౌడ్, గోపాల్ నాయక్, పబ్బె సుధాకర్, మరియు కొత్తూరు మాదారం నరసింహ గౌడ్ ఫ్యామిలీ మాదారం కృష్ణ గౌడ్, అనురాధ, మాదారం పరంధాములు గౌడ్ శిరీష, మాదారం గణేష్ గౌడ్ నివేదిత, బంటారం బాలరాజ్ గౌడ్ మానస, యు సాయి గౌడ్ మనిషా, ఉమేష్ చంద్ర గౌడ్, కౌశిక్ గౌడ్, చేతన్ గౌడ్, మాధురి, శ్రీవిద్య, వినీల , బంటారం కీర్తనగౌడ్, బంటారం యశ్వంత్ గౌడ్, అయ్యప్ప టెంపుల్ ఆలయం భారీ ఎత్తున శబరిమల బయలుదేరారు.

# ఈతకు వెళ్ళి ఇద్దరు విద్యార్థులు మృతి






భూదాన్ పోచంపల్లి/ నగరనిజం: ఈతకు వెళ్లి ఇద్దరు యువకులు మృతి చెందిన ఘటన భూదాన్ పోచంపల్లి మండలంలో జరిగింది. మండల పరిధిలోని దేశముఖి గ్రామంలో పడవు పడిన ఓ క్వారీ గుంతలో ఈతకు వెళ్లి విజ్ఞాన్ యూనివర్సిటీలో చదువుతున్న బీటెక్ ఫస్ట్ ఇయర్ చదువుతున్న గంద జయన్ (18), బొడ్డు శ్యామ్ శరన్ (18) ఇద్దరు విద్యార్థులు మృతిచెందారు. మొత్తం నలుగురు విద్యార్థులు మధ్యాహ్నం ఈతకు వెళ్లారు. అందులో ఇద్దరు ఈతరాక నీటిలో మునిగిపోయారు.

## యూనివర్సిటీ భూములను కాపాడాలి : సీపీఐ(ఎం)



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 2 ( నగరనిజం ) : హైదరాబాదు సెంట్రల్ యూనిర్సిటీ భూములను కాపాడాలి పోల్కంపల్లి సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శి ఆమనగంటి నరసింహ అన్నారు. హైదారాబాద్ సెంట్రల్ యూనిర్సిటీలో జరిగిన సీపీఎం నాయకుల అక్రమ అరెస్టులకు నిరసనగా బుధవారం ఇబ్రహీంపట్నం మండల పరదిలోని పోల్కంపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భగా గ్రామ కార్యదర్శి ఆమనగంటి నరసింహ మాట్లాడుతూ... హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన 400 ఎకరాల భూమిని వేలం వేయోద్దని అన్నారు. యునివర్సిటీ విద్యార్థులు విద్యార్థి సంఘం నాయకులు నిర్వహిస్తున్న పోరాటానికి ప్రజాస్వామ్యవాదుల మద్దతు ఇచ్చి భావితరాల కోసం 400 ఎకరాల సెంట్రల్ యూనివర్సిటీ భూమిని రక్షించాలని అన్నారు. భూమిని వేలం విషయాన్ని ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం శాఖ కార్యదర్శులు పి.స్వామి, పి.యాదయ్య, ఎం.కరుణాకర్ రెడ్డి, నాయకులు కే.ఇస్తారి, పి.వెంకన్న, డి.బాలయ్య, కే.శ్రీనివాస్, పి.దనేశ్వర్, పుల యాదయ్య, పి.నవీన్, దానంజీ, పాండు, సిహెచ్.యాదయ్య, డి.శివ, కావలి శివకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఓ దళితుడా మేలుకో....

- కులవివక్ష అంటరానితనాన్ని రూపుమాపడానికి పోరాటాలకు సిద్ధం కావాలి
- నేడు జరిగే జిల్లా వర్క్ షాప్ ను జయప్రదం చేయండి
- టీవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 2 నగర నిజం : జిల్లా వర్క్ షాప్ ను విజయవంతం చేయాలని కెవిపిఏ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య కోరారు.ఉదయం10:00 గంటలకు తాండూర్ పట్టణం లో ఎంపీటీసీ ఫంక్షన్ హాల్ లో జరిగే కేవీపీస్ జిల్లా వర్క్ షాప్ ని జయప్రదం చేయాలి.కేవీపీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య అన్నారు.యాలాల మండలం లక్ష్మి నారాయణ పూర్ చౌరస్తా లో జిల్లా వర్క్ షాప్ ని జయప్రదం చేయాలనీ కరపత్రం విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా కేవీపీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య మాట్లాడుతూ కుల వివక్ష అంటరానితనాన్ని రూపుమాపడానికి ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలకు సన్నద్ధం చేయడానికి ఏప్రిల్ 3 న జరుగే కేవీపీఎస్ జిల్లా వర్క్ సమావేశానికి కేవీపీస్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తపెట్ల స్కైలాబ్ బాబు తాండూర్ కు రానున్నట్లు కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య తెలిపారుశాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్నప్పటికీ నేటికీ కుల వివక్ష అంటరానితనం కొనసాగడం మన దేశాన్ని దీనస్థితికి నిదర్శనమన్నారు.కులవివక్షను నిర్మూలించే బాధ్యత పాలకవర్గాలదే అయినప్పటికీ కులాలను సైతం తమ ఓటు బ్యాంకుగా వాడుకొని ఆ ప్రజలు అ నుభవిస్తున్న వివక్షను ఏమాత్రం పట్టించుకోలేదన్నారు.కుల వివక్షను రూపుమాపడానికి పూలే అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలనే ఉద్దేశంతో కేవీపీఎస్ ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలకుసన్నద్ధమవుతుందన్నారు.ఈ పోరాటాలలో ప్రజలు పౌర సమాజం పాల్గొని కుల వివక్ష లేని అంతిమంగా కులంలేని సమాజం వైపు ప్రయాణించాలనిఉప్పలి మల్కయ్య అన్నారు.ఈ కార్యక్రమంలో స్వేరోస్ జిల్లా ఉపాధ్యక్షుడు శివకుమార్, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మైపాల్,ఎడ్ల సురేష్,కేవీపీస్ నాయకులు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్ గడువు ఏప్రిల్ 30 వరకు పొడగింపు..

- రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల స్వీకరణకు మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు..
- తాండూర్ మున్సిపల్ కమిషనర్ విక్రంసింహారెడ్డి స్పష్టీకరణ...



నగర నిజం తాండూర్ ప్రతినిధి ఏప్రిల్ 2::: అనుమతి లేని లే-అవుట్ల క్రమబద్దీకరణ పథకాన్ని ప్రభుత్వం గడువును ఏప్రిల్ 30 వరకు పొడిగిస్తూ నిర్ణయం తీసుకోవడం జరిగిందని తాండూరు మున్సిపల్ కమిషనర్ విక్రంసింహ రెడ్డి తెలిపారు. పెండింగ్లో ఉన్న ప్లాట్లకు రిజిస్ట్రేషనన్ చేసుకునేందుకు ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ ఫీజును 25% రాయితీతో చెల్లించేందుకు వీలు కల్పించిందన్నారు. మరొకవైపు తాజాగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అదే విధంగా తాండూర్ మున్సిపల్ పరిధిలో ఆస్తి పన్నును మార్చి 31 తేదీ వరకు 48శాతం వసూలు చేయడం జరిగిందని వివరించారు.మరొకవైపు ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా మున్సిపల్ పరిధిలో వచ్చిన దరఖాస్తులు పూర్తిస్థాయిలోవెరిఫికేషన్ చేయడం జరిగిందని.. ఇందులో ఎలిజబిలిటి వారిని కూడా గుర్తించడం జరిగిందని కమిషనర్ తెలిపారు.రాజీవ్ యువ వికాసం పథకం క్రింద ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న వారు తాండూర్ మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తుతో పాటు సంబంధించిన జిరాక్స్లు జతచేసి అందజేయాలని.. ఇందు కోసం ప్రత్యేక కౌంటర్లు కూడా ఏర్పాటు చేయడం జరిగిందని కమిషనర్ విక్రమసింహరెడ్డి స్పష్టం చేశారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# ఏఈ విద్యుత్ కార్యాలయం తనిఖీ



మెదక్ బ్యూరో/ నగర నిజం:తూప్రాన్: రెవెన్యూ డివిజనల్ పరిధిలోని ఏఈ కార్యాలయాన్ని తనిఖీ నిర్వహించిన తూప్రాన్ డివిజనల్ ఇంజనీర్ మీడియాతో మాట్లాడుతూ ప్రతి నెల రివ్యూ మీటింగ్ లో భాగంగా విద్యుత్ సంబంధిత అంశాలు చర్చించడం జరిగిందని మీడియాతో తెలిపారు. ఈ ఇన్స్పెక్షన్ డి ఈ గరుడు మమతారావు, ఏ డి ఈ శ్రీనివాస్, ఏఈ వెంకటేశ్వరరావు తనిఖీల్లో పాల్గొన్నారు.

# సాతంరాయి వద్ద బైకును ఢీకొట్టిన డీసీఎం

- ముగ్గురికి తీవ్ర గాయాలు
- ఇద్దరి పరిస్థితి విషమం



రాజేంద్రనగర్, ఏప్రిల్ 2(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పరిధిలోని సాతంరాయి వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. మరోవైపు తీవ్రంగా గాయపడ్డ క్షతగాత్రులను పోలీసులు శంషాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటన శంషాబాద్ పరిధిలోని సాతంరాయి బుధవారం ఉదయం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.... హైదరాబాద్ కు చెందిన మహమ్మద్ ఖలీల్ అహ్మద్ (16), సాదియా సుల్తానా (14) తో పాటు మరో ఏడేళ్ల చిన్నారి ద్విచక్ర వాహనంపై శంషాబాద్ వస్తున్నారు. అయితే అదుపుతప్పిన వేగంతో వెనకాలే దూసుకొచ్చిన ఓ డీసీఎం వ్యాన్ బైకును ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురికి తీవ్రంగా గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలాన్ని సందర్శించిన శంషాబాద్ ఆర్జీఐఏ పోలీసులు.... క్షతగాత్రులను 108 వాహనంలో శంషాబాద్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. వీరిలో ఖలీల్ హైమద్ తో పాటు సాదియా సుల్తానా (14) పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ప్రమాదానికి కారకుడైన వ్యాన్ డ్రైవర్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు ఆర్జీఐఏ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మేకలబండ తండాలో తల్లీ కూతురు అదృశ్యం

- కుటుంబ తగాదాలే కారణమని భావిస్తున్న పోలీసులు
- శంషాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేసిన తల్లి మున్ని
- మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు





రాజేంద్రనగర్, ఏప్రిల్ 2(నగరనిజం ప్రతినిధి): కుటుంబ తగదాల నేపథ్యంలో తల్లి కూతురు కనిపించకుండా అదృశ్యం కావడం మిస్టరీగా మారింది. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు శంషాబాద్ పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. శంషాబాద్ సీఐ నరేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... శంషాబాద్ మండలంలోని పాల్మాకుల్ గ్రామపంచాయతీ పరిధిలోని మేకల బండ తండాకు చెందిన జర్పుల సరిత (27) జర్పుల నరేష్ ఇద్దరు భార్యాభర్తలు. వీరికి 3 సంవత్సరాల కూతురు ఉంది. అయితే గత కొన్ని రోజులుగా దంపతుల మధ్యన కుటుంబ తగాదాలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 1వ తేదీ మంగళవారం నాడు సరిత ఇంట్లో ఎవరికీ చెప్పకుండా తన మూడేళ్ల కూతుర్ని తీసుకొని ఎటో వెళ్లిపోయింది. దీంతో భర్త నరేష్ తో పాటు ఆమె కుటుంబ సభ్యులు సరిత జాడ కోసం చుట్టుపక్కల ప్రాంతాల్లో, బంధువుల ఇళ్లల్లో గాలించారు. అయినప్పటికీ వారి జాడ కనిపించకపోవడంతో సరిత తల్లి కొడావత్ మున్ని బుధవారం నాడు శంషాబాద్ రూరల్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసింది.

# మదనపల్లిలో బీహార్ వ్యక్తి అదృశ్యం

- బతుకుదెరువు కోసం మదనపల్లికి వలస వచ్చిన కుసేష్ పాస్వాన్
- శంషాబాద్ పోలీస్ లకు ఫిర్యాదు చేసిన భార్య చందు దేవి
- భార్య ఇచ్చిన ఫిర్యాదు వరకు మిస్సింగ్ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్న శంషాబాద్ పోలీసులు



రాజేంద్రనగర్, ఏప్రిల్ 2(నగరనిజం ప్రతినిధి):బతుకుదెరువు కోసం వలస వచ్చిన ఓ బీహార్ వ్యక్తి కనిపించకుండా అదృశ్యమయ్యాడు. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని మదనపల్లి లో చోటుచేసుకుంది. శంషాబాద్ రూరల్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి కథనం ప్రకారం ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. బీహార్ రాష్ట్రానికి చెందిన కుసేష్ పాస్వాన్ (45), చందు దేవి దంపతులు తమ పిల్లలతో కలిసి గత కొంత కాలం క్రితం బతుకుదెరువు కోసం శంషాబాద్ మండలంలోని మదనపల్లి ప్రాంతానికి వలస వచ్చాడు. ఈ మేరకు మదనపల్లి తండా సమీపంలో గల స్టార్ ప్లాస్టిక్ ఎంటర్ప్రైజెస్ కంపెనీలో దినసరి కూలీల పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. అయితే గత కొన్ని రోజులుగా ఆర్థిక లావాదేవీల విషయంలో గత కొన్ని రోజులుగా భార్యాభర్తల మధ్యన గొడవలు కొనసాగుతున్నాయి. ఈ తరుణంలో ఏప్రిల్ 1వ తేదీ మంగళవారం నాడు బయటకు వెళ్లి వస్తానని భార్యతో చెప్పి వెళ్లిన పాస్వాన్ ఇప్పటివరకు ఇంటికి చేరుకోలేదు. దీంతో అతని భార్య చందు దేవి బుధవారం నాడు శంషాబాద్ రూరల్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసింది. భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నరేందర్ రెడ్డి ప్రకటించారు.

# పెద్ద గోల్కొండలో మహిళ అదృశ్యం

- పోలీసులకు ఫిర్యాదు చేసిన భర్త గోపాల్
- మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు



రాజేంద్రనగర్, ఏప్రిల్ 2(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని పెద్ద గోల్కొండ లో ఓ మహిళ అదృశ్యం అయింది. కుటుంబ తగాదాల నేపథ్యంలో తన భార్య కనిపించకుండా ఎటో వెళ్లిపోయింది అని ఆమె భర్త గోపాల్ శంషాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు సాగిస్తున్నారు. శంషాబాద్ సీఐ నరేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... శంషాబాద్ మండలం లోని పెద్ద గోల్కొండ గ్రామానికి చెందిన మిద్దింటి సుమతమ్మ (36) ఇంట్లో ఎవరికి సమాచారం ఇవ్వకుండా ఎటో వెళ్లిపోయింది. దీంతో ఆమె భర్త గోపాల్ బుధవారం నాడు శంషాబాద్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. తన భార్య సుమతమ్మకు కల్లు తాగే అలవాటు ఉందని గోపాల్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అయితే ఇంటి నుండి ఎటో వెళ్లిపోయిన భార్య కోసం ఎంత వెతికినా ఫలితం లేకపోవడంతో ఫిర్యాదు చేస్తున్నట్లు పేర్కొన్నాడు. ఈ నేపథ్యంలో భర్త గోపాల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నరేందర్ రెడ్డి తెలిపారు. కలిపించకుండా అదృశ్యమైన సుమతమ్మ 5 అడుగుల ఎత్తు నలుపు రంగు కలిగి ఉంటుందని సీఐ వివరించారు. ఇంటి నుండి వెళ్లిన సమయంలో సుమతమ్మ కాళ్లకు వెండి కడియాలు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో ఎవరికైనా సుమతమ్మ ఆచూకీ తెలిస్తే శంషాబాద్ పోలీసులకు తెలియజేయాలని సీఐ నరేందర్ రెడ్డి సూచించారు. భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసుకు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు.

# లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకం

మెదక్ బ్యూరో/ నగర నిజంఏప్రిల్ 02లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకం (ఎల్ఆర్ఎస్ )లో 25 శాతం రాయితీని ఈ నెల వరకు కొనసాగిస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఒక ప్రకటనలో తెలిపారు దరఖాస్తుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు

# సన్న బియ్యం పంపిణీ ద్వారా పేదలకు మరింత లబ్ధి

- హవేలీ ఘన్పూర్ మండలం రేషన్ షాపులను తనిఖీ చేసిన కలెక్టర్‌లి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ బ్యూరో/నగర నిజం:ఏప్రిల్ 02హవేలీఘన్పూర్‌జిసన్న బియ్యం పంపిణీ ద్వారా పేదలకు మరింత లబ్ధి చేకూరుతుందని లిజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు.బుధవారం, హవేలీఘన్పూర్ మండలంలోని రేషన్ షాపులో ఏర్పాటు చేసిన సన్న బియ్యం పంపిణీ లబ్ధిదారులతో జిల్లా కలెక్టర్ ముఖాముఖి నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌లిప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీని ప్రారంభించిన నేపథ్యంలో, లబ్దిదారులకు సజావుగా బియ్యం పంపిణీ చేస్తున్నారా లేదా అని పరిశీలన జరిపారు. స్వయంగా మీ కుటుంబంలో ఎంతమంది నివాసం ఉంటున్నారు,.రేషన్ కార్డులు కలిగిన కుటుంబాలలోని సభ్యుల సంఖ్యకు అనుగుణంగా బియ్యం నిల్వలు కేటాయించబడ్డాయా అని ఆరా తీశారు. ఇప్పటి వరకు ఎంత పరిమాణంలో బియ్యం పంపిణీ జరిగింది, ఇంకా ఎంత మందికి పంపిణీ చేయాల్సి ఉంది తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారురేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి నిరుపేదకు లాభం చేకూర్చే విధంగా సన్న బియ్యం పంపిణీ పథకం కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. ప్రభుత్వం పంపిణీ చేసే ఫోర్టిఫైడ్ రేషన్ బియ్యంలో అత్యధిక విలువ గల పోషకాలు, విటమిన్లు కలిగి ఉంటాయని తెలిపారు. రేషన్ కార్డు లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుందన్నారు. ఈ సన్న బియ్యాన్ని ప్రజలంతా వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో హవేలీ ఘన్పూర్ తాసిల్దార్ సింధూ రేణుక, సంబంధిత ఇతర ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర ప్రభుత్వం పేదింటి అడబిడ్డల కుటుంబాల్లో వెలుగులు నింపాలనే లక్ష్యంతోనే కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రవేశపెట్టిందని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు తెలిపారు.



మెదక్ బ్యూరో/నగర నిజం : రామాయంపేట, నార్సింగ్ . నార్సింగి మండల కేంద్రంలో రామాయణం పేట పట్టణంలో గురువారం షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ పేదల సంక్షేమానికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని అయన పేర్కొన్నారు. నార్సింగ్ మండలంలో 7 లక్షల 812 రూపాయలు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ద్వారా లబ్ధి పొందడం జరిగిందని, అలాగే రామాయంపేట పట్టణంలో కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ 18 లక్షల 20వేల రూపాయలు తొమ్మిది గ్రామాల్లోని 18 మంది లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది అన్నారు అలాగే సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీలో భాగంగా 19 మందికి 9, లక్షల 77 వేల రూపాయలు పంపిణీ చేసినట్లు తెలిపారు.కార్యక్రమంలో నార్సింగ్ తాసిల్దార్ కరీం,రామాయంపేట తాసిల్దార్ రజని, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకం చారిత్రాత్మక పథకము

## మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు



మెదక్ బ్యూరో/నగర నిజం:మంగళవారం హవేలీ గన్ పూర్ మండలంలో అదనపు కలెక్టర్ నగేష్, ఆర్డీవో రమాదేవి, తాసిల్దార్ సింధూ రేణుక, జిల్లా సివిల్ సప్లై అధికారి సురేష్ రెడ్డి, డిఎం సివిల్ సప్లై, ఇతర ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులతో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు ప్రారంభించారు, అనంతరం లబ్దిదారులకు బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ శాసనసభ నియోజకవర్గంలో 72, వేలమందికి సన్న బియ్యం పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని, ప్రజా ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డ్ కలిగిన లబ్ధిదారులు అందరూ సన్న బియ్యంతో సంతృప్తిగా భోజనం చేయాలనే ఉద్దేశంతో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. ఈ సన్న బియ్యం పథకం ఇంటిలో ఎంతమంది ఉంటే అంతమందికి మనిషికి 06 కేజీలు చొప్పున అందిస్తున్నట్లు వివరించారు నాణ్యమైన గుణాత్మక విద్య ఆనందించాలని ఉద్దేశంతో గన్ పూర్ మండల విద్యార్థిని విద్యార్థులకు పాఠశాలలు అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందిరమ్మ రాజ్యం,ప్రజా ప్రభుత్వం, ఏర్పడిన సంవత్సర కాలంలోనే 30 వేల కోట్ల రూపాయలతో రైతు బీమా రైతు భరోసా అందించినట్లు తెలిపారు మెదక్ నియోజకవర్గాన్ని. అభివృద్ధి, సంక్షేమాన్ని భవిష్యత్తులో ఇంకా అగ్రగామిగా నిలిపేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు

# శ్రియన్ పాలిమర్స్‌లో కరెంట్ షాట్ తో యువకుడి మృతి

- నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్న పట్టించుకుని యాజమాన్యం...





మెదక్ బ్యూరో/నగర నిజం మనోహరాబాద్, ఏప్రిల్ 1. మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని టీజి ఐఐసి కొండాపూర్ లోని శ్రీయాన్ పాలిమర్స్ కంపెనీలో యాజమాన్యపు నిర్లక్ష్యంతో షార్ట్ సర్క్యూట్ తలిగి రఘునాథ్ 23 సంవత్సరాలు అనే యువకుడు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. సోమవారం సాయంత్రం విధులు నిర్వహించే క్రమంలో వచ్చి పనిచేస్తుండగా విద్యుత్తు తీగా ఇనుప రాడ్ పై పడి ఉన్నదాని గమనించుకోలేని వర్కర్ కు షార్ట్ సర్క్యూట్ తగిలడంతో కేకలు వేసి కుప్పకూలడం జరిగింది. దీన్ని గమనించిన మరో యువకుడు అతని తప్పించే క్రమంలో అతనికి గాయాలయ్యాయి, షార్ట్కు గురైన వ్యక్తిని తక్షణమే ఓ ప్రైవేట్ హాస్పటల్ కు తరలిస్తుండగా అప్పటికే చనిపోయాడని నిర్ధారించారు. కంపెనీలో ఇతర ఇతర రాష్ట్రాల నుండి వలసవచ్చి పని చేస్తున్న కార్మికులు మాట్లాడుతూ మాకు ఎలాంటి సౌకర్యాలు లేవని, ప్రమాదాలు జరిగితే యాజమాన్యం పాటించుకోదని వారి ఆవేదన వ్యక్తం పరిచారు.

# మంత్రివర్గ విస్తరణలో మల్ రెడ్డి రంగారెడ్డికి అవకాశం కల్పించాలి

- మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాల్సిందే..
- ఎమ్మెల్యే మల్ రెడ్డి సేవలను కాంగ్రెస్ అధిష్టానం గుర్తించాలి
- రంగారెడ్డి జిల్లా అభివృద్ధి మల్ రెడ్డి రంగారెడ్డితోనే సాధ్యం
- మంత్రి పదవి కేటాయించి జిల్లా ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలి
- ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ తుమ్మటి శ్రీశైలం యాదవ్



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 2 ( నగరనిజం ) : మంత్రివర్గ విస్తరణలో మల్ రెడ్డి రంగారెడ్డికి అవకాశం కల్పించాలని ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ తుమ్మటి శ్రీశైలం యాదవ్ అన్నారు. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి కేటాయించాల్సిందేనని కాంగ్రెస్ అధిష్టానాన్ని కోరారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... పదేళ్ళ బీఆర్ఎస్ హయాంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని అన్నారు. హైదరాబాద్ నగరానికి కూత వేటు దూరంలో ఉన్నా అభివృద్ధికి ఈ ప్రాంతం ఆమడ దూరంలో ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ఏర్పాటు అనంతరం గత పదేళ్లలో నియోజకవర్గం అభివృద్ధికి పాలకులు చొరవచూపకపోవడం సిగ్గు చేటన్నారు. స్వర్గీయ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి పాలనలో జరిగిన అభివృద్ధి మాత్రమే నేటికీ కనిపిస్తుందని చెప్పారు. గత పాలకులు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో పూర్తిగా విఫలం అయ్యారని దుయ్యబట్టారు. ఇబ్రహీంపట్నం అభివృద్ధి కేవలం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డితోనే సాధ్యమని, ఆయన పట్ల విశ్వాసంతో నియోజకవర్గ ప్రజలు భారీ మెజారిటీతో విజయాన్ని కట్టబెట్టారని గుర్తు చేశారు. గత 15 సంవత్సరాలుగా కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుతున్నారని చెప్పారు. కాంగ్రెస్ అధిష్టానం దీనిని గుర్తించి వెంటనే మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లా నుండి మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి కేటాయించి జిల్లా ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలని కోరారు. కాంగ్రెస్ అధిష్టానం ఆలోచించి మంత్రిగా అవకాశం కల్పించి ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలని ఆయన అధిష్టానాన్ని కోరారు. త్వరలో జరగనున్న మంత్రివర్గ విస్తరణలో మల్ రెడ్డి రంగారెడ్డిని మంత్రి వర్గంలోకి తీసుకోవాలని కాంగ్రెస్ అధిష్టానాన్ని ఆయన కోరారు.

# పేద కుటుంబాల ఆకలి తీర్చడమే ప్రభుత్వ లక్ష్యం


- ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం
- పేదలకు వరం... రేషన్ దుకాణాల్లో సన్నబియ్యం
- సన్నబియ్యం పథకం చారిత్రాత్మక నిర్ణయం
- ఇబ్రహీంపట్నం మాజీ జెడ్పీటీసీ పొట్టి ఐలయ్య



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 2 ( నగరనిజం ) : పేద కుటుంబాల ఆకలి తీర్చడమే ప్రభుత్వ లక్ష్యమని ఇబ్రహీంపట్నం మాజీ జెడ్పీటీసీ పొట్టి ఐలయ్య అన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... రాష్ట్రంలోని ప్రతి నిరుపేద కుటుంబం కడుపునిండా భోజనం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిందని తెలిపారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. పేదలు కడుపునిండా భోజనం చేయాలనే సదుద్దేశ్యంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయం ఎంతో హర్షించదగ్గ విషయమన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నప్పటికి ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ సీఎం రేవంత్ రెడ్డి ముందుకు పోతున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. గతంలో రేషన్ దుకాణాల్లో ఇచ్చిన దొడ్డు బియ్యం పక్కదారి పడుతుండడంతో ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పేదలకు సన్న బియ్యం అందించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ప్రతి పేద కుటుంబం ఆకలికి గురి కాకుండా పోషకాహారాన్ని సమృద్ధిగా అందుకునేలా ఈ పథకం రూపొందించబడిందని తెలిపారు. పేద ప్రజలకు సన్నబియ్యం పథకాన్ని ప్రవేశపెట్టి దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో నిలిచిందన్నారు. పేద ప్రజలు ఆత్మ గౌరవంతో బ్రతకడానికి ఇందిరమ్మ ఇళ్లను తీసుకువచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. దొడ్డు బియ్యం అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రభుత్వం రేషన్ కార్డు దారులకు సన్నబియ్యం అందిస్తుందని ఇది చారిత్రాత్మక నిర్ణయమన్నారు. సన్నబియ్యాని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని పేద ప్రజలు ఆదరించాలని, అండగా నిలవాలని కోరారు. పేద ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# పేదలకు వరం... సన్న బియ్యం

- ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం
- సన్నబియ్యం పథకం చారిత్రాత్మక నిర్ణయం
- ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ దొంతరమోని రాజు
- ఖానాపూర్ గ్రామంలో సన్నబియ్యం పథకం ప్రారంభం



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 2 ( నగరనిజం ) : పేద కుటుంబాల ఆకలి తీర్చడమే ప్రభుత్వ లక్ష్యమని ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ దొంతరమోని రాజు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలోని ఖానాపూర్ గ్రామంలో ఆయన గ్రామస్థులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలోని ప్రతి నిరుపేద కుటుంబం కడుపునిండా భోజనం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిందని తెలిపారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. పేదలు కడుపునిండా భోజనం చేయాలనే సదుద్దేశ్యంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయం ఎంతో హర్షించదగ్గ విషయమన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నప్పటికి ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ సీఎం రేవంత్ రెడ్డి ముందుకు పోతున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. గతంలో రేషన్ దుకాణాల్లో ఇచ్చిన దొడ్డు బియ్యం పక్కదారి పడుతుండడంతో ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పేదలకు సన్న బియ్యం అందించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ప్రతి పేద కుటుంబం ఆకలికి గురి కాకుండా పోషకాహారాన్ని సమృద్ధిగా అందుకునేలా ఈ పథకం రూపొందించబడిందని తెలిపారు. పేద ప్రజలకు సన్నబియ్యం పథకాన్ని ప్రవేశపెట్టి దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో నిలిచిందన్నారు. పేద ప్రజలు ఆత్మ గౌరవంతో బ్రతకడానికి ఇందిరమ్మ ఇళ్లను తీసుకువచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. దొడ్డు బియ్యం అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రభుత్వం రేషన్ కార్డు దారులకు సన్నబియ్యం అందిస్తుందని ఇది చారిత్రాత్మక నిర్ణయమన్నారు. సన్నబియ్యాని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని పేద ప్రజలు ఆదరించాలని, అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్ రెడ్డి, సీనియర్ నాయకులు నరేందర్, రావుల శంకరయ్య, కోటయ్య, యాదయ్య, పంది యాదగిరి, పంది రమేష్, తిరుమల్, ప్రేమ్ కుమార్, గణేష్, రాజు, భానుప్రసాద్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ సీయు భూముల వేలాన్ని వెంటనే ఆపాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.సామెల్
- ఇబ్రహీంపట్నంలో సీపీఐ(ఎం) నాయకుల నిరసన



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 2 ( నగరనిజం ) : హెచ్సీయు భూముల వేలాన్ని వెంటనే ఆపాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.సామెల్ డిమాండ్ చేశారు. హెచ్సీయు భూముల వేలాన్ని ఆపాలని నిరసిస్తూ సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తాలో బుధవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన 400 ఎకరాల భూమిని ఈ మధ్య కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రైవేట్ వ్యక్తులకు ఇవ్వడానికి సిద్ధపడిందన్నారు. దీన్ని వ్యతిరేకిస్తూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు ఆందోళనలు నిర్వహిస్తే వాటిని అణిచివేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులతో విద్యార్థులపై జులుం చేయించిందని అన్నారు. దీన్ని నిరసిస్తూ విద్యార్థులకు అండగా సీపీఎం రాష్ట్ర కమిటీ యునివర్సిటీ ప్రధాన గేటు ముందు నిరసన చేయడం జరిగిందని, పోలీసులు వచ్చి నాయకులపై, విద్యార్థులపై దురుసుగా ప్రవర్తించి, సుమారు 430 మందిని అరెస్టు చేసి కేసులు పెట్టారని అన్నారు. విద్యార్థులకు వసతి గృహాలు లేక, సరైన సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. విద్యార్థులకు సొంత భవనాలు కట్టించాల్సింది పోయి, ప్రభుత్వ భూములను వేలం వేసే ధోరణిలో ప్రభుత్వం ఉండడం సిగ్గుచేటన్నారు. ప్రభుత్వ భూములను కాపాడాల్సిన ప్రభుత్వమే కార్పొరేట్ శక్తులకు భూములను అప్పజెప్పడం దుర్మార్గమన్నారు. వెంటనే హెచ్ సీయు భూముల వేలాన్ని ఆపాలని డిమాండ్ చేశారు. లేదంటే సీపీఐ(ఎం) ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జంగయ్య, పి.జగన్, సీనియర్ నాయకులు వెంకటేష్, మున్సిపల్ కార్యదర్శి ఎల్లేష్, ఎస్ఎఫ్ఐ నాయకులు చరణ్, శ్రీకాంత్, వీరేషం, నర్సింహ, శివ, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

# సన్నబియ్యం పథకం చారిత్రాత్మక నిర్ణయం

- పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం
- సన్నబియ్యం పథకం పేద ప్రజలకు ఓ వరం
- తాజా మాజీ కౌన్సిలర్ జోర్క గీతా శ్రీరాములు ముదిరాజ్



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 2 ( నగరనిజం ) : పేద కుటుంబాల ఆకలి తీర్చడమే ప్రభుత్వ లక్ష్యమని పెద్ద అంబర్పేట్ మున్సిపల్ తాజా మాజీ కౌన్సిలర్ జోర్క గీతా శ్రీరాములు ముదిరాజ్ అన్నారు. సన్నబియ్యం పథకం చారిత్రాత్మక నిర్ణయమని అన్నారు. ఈ సందర్భంగా బుధవారం వారు ఒక ప్రకటనలో మాట్లాడుతూ... రాష్ట్రంలోని ప్రతి నిరుపేద కుటుంబం కడుపునిండా భోజనం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిందని తెలిపారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. పేదలు కడుపునిండా భోజనం చేయాలనే సదుద్దేశ్యంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయం ఎంతో హర్షించదగ్గ విషయమన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నప్పటికి ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ సీఎం రేవంత్ రెడ్డి ముందుకు పోతున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. గతంలో రేషన్ దుకాణాల్లో ఇచ్చిన దొడ్డు బియ్యం పక్కదారి పడుతుండడంతో ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పేదలకు సన్న బియ్యం అందించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ప్రతి పేద కుటుంబం ఆకలికి గురి కాకుండా పోషకాహారాన్ని సమృద్ధిగా అందుకునేలా ఈ పథకం రూపొందించబడిందని తెలిపారు. పేద ప్రజలకు సన్నబియ్యం పథకాన్ని ప్రవేశపెట్టి దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో నిలిచిందన్నారు. పేద ప్రజలు ఆత్మ గౌరవంతో బ్రతకడానికి ఇందిరమ్మ ఇళ్లను తీసుకువచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. దొడ్డు బియ్యం అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రభుత్వం రేషన్ కార్డు దారులకు సన్నబియ్యం అందిస్తుందని ఇది చారిత్రాత్మక నిర్ణయమన్నారు. సన్నబియ్యాని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని పేద ప్రజలు ఆదరించాలని, అండగా నిలవాలని కోరారు. పేద ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# యూనివర్సిటీ భూముల వేలం పాటను నిలిపివేయాలి

- సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు బి.మధుసూధన్ రెడ్డి
- యాచారంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిరసన



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 2 ( నగరనిజం ) : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలం పాటను ఆపి ఆ భూములను యూనివర్సిటీకి అప్పగించాలని సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు బి.మధుసూధన్ రెడ్డి హెచ్చరించారు. పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ హెచ్సీయూలో సీపీఎం నాయకుల అక్రమ అరెస్టులను వ్యతిరేకిస్తూ బుధవారం సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో యాచారంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు బి.మధుసూదన్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు పి.అంజయ్యలు మాట్లాడుతూ... హైదరాబాద్ హెచ్సీయులో విద్యార్థులు, ప్రజా సంఘాలపై పెట్టిన కేసులను విరించుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర రాజకీయం భూమి కేంద్రంగా సాగుతున్నదని, భూముల్లో పేదలు ఎర్రజెండాలను పాతిన కార్యక్రమాలను చూశాము కాని భూమిని పరిరక్షించాలని కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టొదని పోరాటాలు చేయడం అరుదుగా చూస్తాం అన్నారు. 400 ఎకరాల భూమి ప్రభుత్వం అమ్మ వద్దని ప్రతిపక్ష పార్టీలతో పాటు విద్యార్థి సంఘాలు పోరాటాలు చేస్తుంటే ప్రభుత్వం నిస్సిగ్గుగా వేలం వేస్తోందని అన్నారు. వేలం పాట వేసిన భూములను అమ్మడం వలన పర్యావరణం దెబ్బతింటుందని, జీవ వైవిధ్యం నాశనం అవుతుందని అందోళన వ్యక్తం చేశారు. అలాగే భవిష్యత్తు తరాల విద్యార్థులకు చదువుకోవడం కోసం భూములు లేకుండా పోతుందని, ఆ భూములలో యూనివర్సిటీకి సంబంధించిన ఇతర పరిశోధనా సంస్థలను ఏర్పాటు చేయాలని కోరారు. ఆ భూమి పరిరక్షణ కోసం సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన, పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. అదే విధంగా ఈ వేలం పాటను వెంటనే విరమించుకోవాలని, ప్రతిపక్ష నాయకులపై, విద్యార్థి సంఘాల నాయకులపై పెట్టిన కేసులు వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిచో రాష్ట్ర ప్రభుత్వానికి పతనం తప్పదని ఆయన హెచ్చరించారు. భూముల రక్షణ కోసం ఎన్ని కేసులు పెట్టిన, జైలుకు పంపిన భయపడే ప్రసక్తే లేదన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శివర్గ సభ్యులు పెండ్యాల బ్రహ్మయ్య, చందూనాయక్, మండల కమిటీ సభ్యులు వినోద్, రమేష్, యాదయ్య, ఆంజనేయులు, నర్సింహ, బుగ్గరాములు, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# నీటి సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

- యాచారం మండల ఎంపీడీఓ నరేందర్ రెడ్డి
- యాచారంలో అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 2 ( నగరనిజం ) : వేసవి దృష్ట్యా నీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీడీఓ నరేందర్ రెడ్డి సూచించారు. బుధవారం యాచారం మండల పరిషత్ కార్యాలయంలో వివిధ అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామాల్లో నీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని కోరారు. ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలన్నారు. జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికీ ఉపాధి హామీ పని కల్పించాలన్నారు. ఈజీఎస్ పనులలో నిర్లక్ష్యం పనికిరాదన్నారు. ఉపాధి కూలీలకు పని ప్రదేశాల్లో త్రాగునీటి సదుపాయం, కనీస సౌకర్యాలను కల్పించాలన్నారు. ఉపాధి కూలీలకు సకాలంలో బిల్లులు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగులో ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేయాలన్నారు. వేసవిలో ప్రతి ఇంటికి మంచినీటిని సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో పూర్తిస్థాయిలో అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. నర్సరీలలో మొక్కలు ఎండిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మొక్కల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. విధులు సక్రమంగా నిర్వర్తించాలన్నారు. లేదంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో ఎంపీఓ శ్రీలత, ఏపీఓ లింగయ్య, ఈసీ శివశంకర్ రెడ్డి, వివిధ గ్రామాల ప్రత్యేక అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

నగరనిజం
3 గురువారం,ఏప్రిల్,2025

# పేద ప్రజల ఇళ్ళ స్థలాల సమస్యను పరిష్కరించాలి

- పేదలకు కేటాయించిన ఇళ్ళ స్థలాలను పేదలకే అప్పజెప్పాలి
- పేద భూములను ఆక్రమించిన రామోజీపై చర్యలు తీసుకోవాలి
- స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి పేదలకు న్యాయం చేయాలి
- సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య
- రాయపోల్ లో సీపీఐ మండల కమిటీ సమావేశం



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 2 ( నగరనిజం ) : పేదల భూములను ఆక్రమించిన రామోజీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య డిమాండ్ చేశారు. పేదలకు ఇళ్ళ స్థలాల పట్టాలను వెంటనే పంపిణీ చేయాలన్నారు. బుధవారం సీపీఐ ఇబ్రహీంపట్నం మండల సమితి సమావేశం మండల కార్యదర్శి మొలుగు నర్సింహా అధ్యక్షతన ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని రాయపోల్ గ్రామంలో నిర్వహించారు. ఈ సమావేశానికి సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య హాజరై మాట్లాడారు... వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా వున్నప్పుడు పోల్కంపల్లి, నాగనపల్లి, రాయపోల్, ముకునూర్ గ్రామాల్లోని ఇండ్లు లేని నిరుపేదలకి రామోజీ ఫిల్మ్ సిటీ కబ్జాలో వున్న సర్వే నెంబర్ 189/1, 203 లలో ప్రతి కుటుంబానికి 60 గజాల ఇంటి స్థలాన్ని కేటాయించారన్నారు. నేడు ఆ భూమి రామోజీ ఫిల్మ్ సిటీ ఆదీనంలో అక్రమ కబ్జాలో ఉందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు రామోజీ ఫిల్మ్ సిటీలో లక్ష నాగళ్ళతో ఫిల్మ్ సిటీని దున్ని పేద ప్రజలకి పంచుతానన్న కెసిఆర్ మాటలకే పరిమితమయ్యారని అన్నారు. నేడు ప్రజాప్రభుత్వం అని చెప్పుకుంటున్న రేవంత్ సర్కార్ కూడా ఈ భూమిని కబ్జా కోరుల నుండి విముక్తి చేయకుంటే గత పాలకులకు మీకు తేడా లేదని ప్రశ్నించారు. వెంటనే ప్రభుత్వం స్పందించి రామోజీ ఫిలింసిటీలో పేదలకు ఇచ్చిన ఇళ్ళ స్థలాలను వెంటనే పంపిణీ చేయాలన్నారు. అన్యాయంగా పేదల భూములను ఆక్రమించిన రామోజీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో ఇళ్ళ స్థలాల లబ్ధిదారులకు కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్రచారి, రాష్ట్ర సమితి సభ్యులు కావలి నర్సింహాలు మాట్లాడుతూ.. ప్రభుత్వం కేటాయించిన ఇంటి స్థలాలను వెంటనే పేద ప్రజలకి ఇచ్చి పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో వేలాది మందితో గుడిసెలు వేయించి భూ పోరాటం నిర్వహిస్తామని అన్నారు. ఇట్టి విషయంలో స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి స్పందించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పేదలకి ఇండ్ల పట్టా లిప్పించాలని కోరారు. పేద ప్రజలకు స్థానిక ఎమ్మెల్యే న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కన్వీనర్ ముత్యాల యాదిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యురాలు పోచమోని నీలమ్మ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శివరాల లక్షమయ్య, నాయకులు బండ నర్సింహా, హనుమండ్ల శ్రీహరి, అంజయ్య, సీతయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై సమగ్ర విచారణ జరిపించాలి

- ప్రవీణ్ పగడాల హత్యపై సీబీఐతో విచారణ చేపట్టాలి
- క్రైస్తవ సోదరులపై జరుగుతున్న దాడులను అరికట్టాలి
- పట్నం నియోజకవర్గ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పాస్టర్ కె.దినాకర్
- పట్నంలో క్రిస్టియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ




ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 2 ( నగరనిజం ) : ప్రవీణ్ పగడాల హత్యపై సమగ్ర విచారణ జరిపించాలని ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పాస్టర్ కె.దినాకర్ డిమాండ్ చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలో పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతికి సంతాపంగా బుధవారం నియోజకవర్గ పాస్టర్స్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో 500 మందితో శాంతి ర్యాలీని నిర్వహించారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన క్రైస్తవ మత బోధకుడు పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి పట్ల నియోజకవర్గ, మండల పాస్టర్లు, సంఘస్తులు నిరసన వ్యక్తం చేస్తూ, తమ సంతాపాన్ని తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పాస్టర్ దినాకర్, నియోజకవర్గ క్రిస్టియన్ కోఆర్డినేటర్ చెరుకూరి రాజులు మాట్లాడుతూ... ప్రవీణ్ పగడాల మరణం సాధారణమైంధి కాదని, అది ముమ్మాటికీ హత్యేనని అన్నారు. ఆయన మరణించి ఇన్ని రోజులు కావోస్తున్నా ఇంతవరకు పోస్టుమార్టం రిపోర్టు రాలేదన్నారు. పాస్టర్ ప్రవీణ్ పగడాల రాజమండ్రి ప్రాంతంలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన విషయం యావత్ క్రైస్తవ సమాజాన్ని దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. వారి మరణం అనేక అనుమానాలకు తావుతీస్తుందని, సమగ్ర విచారణ జరిపించి నిజాలు క్రైస్తవ లోకానికి వెల్లడి చేయాలని డిమాండ్ చేశారు. భారతదేశ ప్రజాస్వామ్య లౌకిక దేశమని ఇక్కడ ఎవరు ఏ మతాన్ని అయినా స్వీకరించవచ్చు, అలాగే ఎవరి మత బోధనలు వారు చేసుకోవచ్చు, ఎవరినైనా కించపరిచే విధంగా వ్యాఖ్యాలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి తప్ప హత్య చేసే హక్కు ఎవరిచ్చారని ప్రశ్నించారు. మనకు న్యాయస్థానలు ఉన్నాయని, ఈ విధమైన హత్యల చర్యలు మంచివి కావని, ఇలాంటి వాటిని ప్రభుత్వాలు ప్రోత్సహించకూడదని, మతోన్మాదాన్ని అంతం చేయాలని, పాస్టర్ ప్రవీణ్ కుమార్ పగడాల మృతి పట్ల క్రైస్తవ సమాజం దిగ్భ్రాంతికి గురైందని, ప్రభుత్వాలు ఈ మరణంపై సమగ్ర విచారణ చేసి, హత్య లేక ప్రమదామా, నివృత్తి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. అతని మృతిపట్ల కర్రలతో కొట్టినట్లు బూటు కాళ్ళతో కొట్టినట్లు గుర్తులు ఉన్నట్లు పరిశీలనలో తేలిందన్నారు. ఇలాంటి జరగకుండా ఒక వేళ అది హత్య అయితే నిందితులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. క్రైస్తవులపై జరుగుతున్న దాడులను అరికట్టాలన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ పాస్టర్స్ అసోసియేషన్ కమిటీ కార్యదర్శి దేవకుమార్, పాస్టర్స్ ప్రకాష్, కరుణాకర్, రవికుమార్, సంజీవ, పి.క్రిస్టఫర్, అజయ్ కుమార్, జైరాజ్, జయకుమార్, సైమన్ పీటర్, వివిధ సంఘాల క్రైస్తవ సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ సీయూ భూములు అమ్మితే చూస్తూ ఊరుకోం..

- హెచ్ సీయూ భూములపై ప్రభుత్వం మొండివైఖరి వీడాలి
- హెచ్ సీయూ భూముల వేలాన్ని వెంటనే ఆపాలి
- వ్యాపార ప్రయోజనాల కోసం భూములను అమ్మడం సిగ్గుచేటు
- బీఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షులు బద్రీనాథ్ గుప్తా



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 2 ( నగరనిజం ) : హెచ్సీయూ భూములపై ప్రభుత్వం మొండివైఖరి వీడాలని బీఆర్ఎస్ యువజన విభాగం మంచాల మండల అధ్యక్షులు వనపర్తి బద్రీనాథ్ గుప్తా తెలిపారు. హెచ్సీయూ భూములను అమ్మితే చూస్తూ ఊరుకోమని అన్నారు. హెచ్సీయూ భూముల వేలాన్ని వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. బుధవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... హెచ్సీయూలో 400 ఎకరాల భూమిని వేలం వేయడానికి ప్రభుత్వం కుట్ర పన్నుతోందని విమర్శించారు. యూనివర్సిటీ భూములతో ప్రభుత్వ ఆదాయం కోసం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడం తగదన్నారు. హైదరాబాద్ పర్యావరణానికి పచ్చని వనంగా ఉన్న భూములను కొల్లగొట్టడం దారుణమన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఆకుపచ్చని అడవి మీదికి బుల్డోజర్లతో కాంగ్రెస్ ప్రభుత్వం విరుచుకుపడుతుందని అన్నారు. ప్రభుత్వం భీభత్సకాండను కొనసాగిస్తుందని అన్నారు. హెచ్సీయూ భూముల రక్షణ కోసం విద్యార్థులు పోరాటాలు చేస్తుంటే, విద్యార్థులపై పోలీసులు లాఠీఛార్జి చేయడం దుర్మార్గమన్నారు. ఒకవైపు విద్యార్థుల పిటిషన్ కోర్టులో విచారణకు రాకముందే అడవినంతా తుడిచేయాలని తహతహలాడడం సిగ్గుచేటన్నారు. 50 జేసీబీలు, 500 మంది పోలీసులు పెట్టీ రాత్రి పగలు తేడా లేకుండా ప్రభుత్వం విధ్వంసాన్ని కొనసాగిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. మొన్న లగచర్ల, మూసి, హైడ్రా, నేడు హెచ్సీయూ భూములపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం మొదటినుంచీ దాగుడుమూతలు ఆడుతోందని తీవ్ర స్థాయిలో విమర్శించారు. ప్రభుత్వం అక్రమంగా యూనివర్సిటీ భూములను లాక్కుంటుందని విమర్శించారు. హెచ్సీయూ భూములు విద్యార్థుల భవిష్యత్తు కోసం, విద్యా పరిశోధనలకు కేటాయించిన భూములను వ్యాపార ప్రయోజనాల కోసం లాక్కునేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను సహించబోమని స్పష్టం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ సంపద సృష్టించి పాలన సాగిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ భూములను అమ్మకానికి పెట్టడం దుర్మార్గమన్నారు. విద్యాలయాలే దేవాలయాలుగా భావించే తరుణంలో అలాంటి యునివర్సిటీ భూములు భావితరాలకు అందించే సంపదను ఇలా అమ్మేస్తూ పోతే రేపటి తరానికి ఏమందిస్తారని ఆయన ప్రశ్నించారు. విశ్వవిద్యాలయాలకు పోలీసులను పంపి విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేయడం తగలన్నారు. హెచ్సీయూ భూముల రక్షణకు ఉద్యమిస్తామని తెలిపారు. వెంటనే హెచ్సీయూ భూముల విక్రయాన్ని ప్రభుత్వం ఆపాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

# సొమ్ము కేంద్రానిది.. సోకు రాష్ట్రానిది

- రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చేది ఒక్క కిలో బియ్యం మాత్రమే
- ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత కాంగ్రెస్ సర్కార్ పైనే ఉంది
- తుర్కయంజాల్ మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు ఎలిమినేటి నరసింహా రెడ్డి



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 2 ( నగరనిజం ) : సొమ్ము కేంద్రానిది.. సోకు రాష్ట్రానిది అన్న చందంగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని తుర్కయంజాల్ మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు ఎలిమినేటి నరసింహా రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... ప్రతి ఏడాదికి పదివేల కోట్లు ఖర్చు చేస్తున్న కేంద్రం ఒక్కో కిలోకు రూ.40 వెచ్చిస్తుందని ఈ మొత్తం కూడా కేంద్రమే భరిస్తుందని అలాగే కరోనా ఆపద సమయం నుండి పేదలకు ఇబ్బంది కల్గకుండా ఉచిత పథకాన్ని నిరాటంకంగా ఇప్పటికి కేంద్రం కొనసాగిస్తున్నదని చెప్పారు. కేంద్రం ఐదు కిలోలు అందియగా రాష్ట్రం ఒక్క కిలో మాత్రమే కలుపుతున్నారన్నారు. సన్న బియ్యానికి 10 రూపాయలు మాత్రమే కలిపిన రాష్ట్ర ప్రభుత్వం దీనితో మొత్తం మేనే ఇస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెబుతుందని, ఇవన్నీ స్థానిక ఎన్నికల కోసమేనని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో విఫలమై ప్రజలను మార్చడానికి కేంద్ర పథకాన్ని కూడా వాడుకోవడానికి దిగజారారన్నారు. ఇక మీ మాయమాటలు ప్రజలు నమ్మరని, రాబోయే కాలంలో స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ కనుమరుగై పోతుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ మోసాలను అడుగడుగునా ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. బీజేపీ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని బీజేపీ నాయకులకు ఆయన సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలను బీజేపీ కైవసం చేసుకోవడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు.

# ప్రజాసంఘాల నాయకుల వద్దకు పోలీసులు

- అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు
- ప్రజా సంఘాల నాయకులను అరెస్టు చేయడం అప్రజాస్వామికం
- రేవంత్ రెడ్డి పాలనలో అన్ని చీకటి విధ్వంశాలే
- ప్రపంచ సుందరి పోటీల వలన ఏం ప్రయోజనం?
- అటవీ విధ్వంసక చర్యలను మానుకోవాలి
- ప్రగతిశీల రాష్ట్ర కార్యదర్శి వై.గీతా మహేందర్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 2 నగర నిజం :హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ లో కొనసాగుతున్న ఆందోళనల పోరాటాలు నేటి విద్యార్థి సంఘాల చలో సెక్రటేరియట్, ఉమెన్ జేఏసీ రౌండ్ టేబుల్ సమావేశం వంటి కార్యక్రమాల రిత్యా ప్రజాసంఘాల నాయకుల వాయిస్ అణచివేయడం కోసం ముందస్తు అరెస్టులు. ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి వై గీత, జిల్లా అధ్యక్షులు వై మహేందర్ ను వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఉదయం 3:30 కి ముందస్తు అరెస్టు చేయడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా అర్ధరాత్రి నుండి అక్రమంగా విద్యార్థి, ప్రజా సంఘాల నాయకుల అరెస్టులు అప్రజాస్వామికం రాష్ట్రంలో రేవంత్ సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత చీకటి విధ్వంసాలే కొనసాగుతున్నాయి మొత్తం భూముల పైన పడటం అభివృద్ధి పేరుతో పేదల నుండి భూముల గుంజుకోవడం ప్రభుత్వ భూములు అమ్ముకోవడం వంటి చర్యలను తెలంగాణ పౌర సమాజం సహించలేక ప్రశ్నిస్తే నిర్బంధించడం ప్రశ్నించే గొంతులను, ప్రజా సంఘాలను వాణిచివేయడం సరైనది కాదు రాష్ట్ర లో ప్రభుత్వాన్ని నడపడానికి ఆదాయం కావాలని అడ్డగోలుగా ప్రభుత్వ భూములు కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టడం, గ్రామాలలో బెల్ట్ షాపులతో మద్యం ఏరులై పారిస్తూ ఆదాయాన్ని పెంచుకోవడం దౌర్భాగ్యమైనటువంటి పరిస్థితి ప్రభుత్వాన్ని నడపడానికి ఒక వైపు డబ్బులు లేవని చెప్తూనే మరోవైపు అనవసరమైనటువంటి ఖర్చులు చేస్తూ రాష్ట్రంలో స్త్రీల యొక్క అందాల సుందరీకరణ పోటీలు ఏ ప్రయోజనాల కోసం పెడుతున్నారని విద్యా, వైద్య రంగాలను బలోపేతం చేయడానికి నిధులు కేటాయించకుండా కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఉద్యోగస్తుల కనీస వేతనం కోసం మాట్లాడుతున్న పట్టించుకోకుండా, ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ పెండింగ్ లో ఉండి జూనియర్, డిగ్రీ కాలేజీలో మూతపడడానికి సిద్ధంగా ఉన్నాయి. విద్యారంగానికి నిధులు కేటాయించమని అడిగిన విద్యార్థుల మీద లాటి జులపిస్తూ ప్రజా పోరాటాలను ఉద్యమంల పురిటిగడ్డ ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థి సంఘాల అణచివేస్తూ కాంక్షలు పెడుతూ విద్యార్థి, ప్రజా సంఘాల ఉద్యమాలను ఆపలేరు రేవంత్ సర్కార్ రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక నిర్ణయాలను వెనక్కి తీసుకోవాలి యూనివర్సిటీ భూములను వేలం వేసే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి. తెలంగాణ రాష్ట్రంలో పర్యావరణాన్ని కాపాడాలి అడవులను జీవో వైవిధ్యాన్ని కాపాడాలి అటవీ విధ్వంసక చర్యలను మానుకోవాలి.

# సన్నబియ్యం పంపిణీతో పేదలకు మేలు

- పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం
- టీపీసీసీ సభ్యులు కాకుమాను సునీల్



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 2 ( నగరనిజం ) : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సన్నబియ్యం పథకంతో పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతోందని తుర్కయంజాల్ తాజా మాజీ కౌన్సిలర్, టీపీసీసీ సభ్యులు కాకుమాను సునీల్ అన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... పేద ప్రజలకు నాణ్యమైన సన్నబియ్యం అందించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని హర్షం వ్యక్తం చేశారు. పేదలకు కడుపునిండా భోజనం పెట్టాలనే ఆలోచనతోనే ఈ పథకానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. గతంలో పంపిణీ చేసిన నాసిరకం దొడ్డు బియ్యాన్ని తినలేక ప్రజలు అవస్థ పడ్డారని ఆయన గుర్తు చేశారు. పేద కుటుంబాలు కడుపునిండా మూడు పూటలా అన్నం తినడానికి దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారని చెప్పుకొచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సన్నబియ్యం పంపిణీతో అక్రమంగా కొనసాగే దొడ్డు బియ్యం దందాకు తెరపడుతుందన్నారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని తెలిపారు. దేశ చరిత్రలో ఎవరూ చేయని పథకాన్ని ధైర్యంగా ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికిలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# రూ.12 లక్షల వరకు ఆదాయంపై పన్ను మినహాయింపు?

- కొత్త పన్ను విధానం మీకు లాభదాయకమా?




వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 02 నగర నిజం :కొత్త ఆర్థిక సంవత్సరం 2025-26 ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమైంది. మంగళ వారం నుంచే కొత్త ఆదాయపు పన్ను విధానం (న్యూ ట్యాక్స్ రిజీమ్) మరియు పాత ఆదాయపు పన్ను విధానం (ఓల్డ్ ట్యాక్స్ రిజీమ్)లో బడ్జెట్ 2025లో చేసిన మార్పులు అమల్లోకి వచ్చాయి. ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టిన సాధారణ బడ్జెట్లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కొత్త పన్ను విధానంలో రూ.12 లక్షల వరకు ఆదాయం ఉన్నవారికి పన్నును రద్దు చేసిన విషయం తెలిసిందే.అదే సమయంలో, పాత పన్ను విధానంలో ఎలాంటి మార్పులు చేయలేదు. దీంతో ఇప్పుడు పాత పన్ను విధానం మంచిదా లేక కొత్త పన్ను విధానం మంచిదా అనే ప్రశ్న తలెత్తుతోంది. అలాగే, కొత్త పన్ను విధా నంలో ఏ విధంగా పన్ను ఆదా చేయవచ్చు.. పన్ను చెల్లింపుదారులకు ఎంత మొత్తం ప్రయోజనం చేకూరనుంది అనే విషయాలను ఇక్కడ వివరంగా తెలుసుకుందాం.కొత్త పన్ను విధానం ప్రకారం,రూ.4 లక్షల వరకు ఆదాయం ఉన్నవారికి ఎలాంటి పన్ను ఉండదు. రూ.4,00,001 నుంచి రూ.8,00,000 వరకు ఆదాయం ఉన్నవారికి 5 శాతం పన్ను వర్తిస్తుంది. రూ.8,00,001 నుంచి రూ.12,00,000 వరకు ఆదాయం ఉన్నవారు 10 శాతం పన్ను చెల్లించాలి. రూ.12,00,001 నుంచి రూ.16,00,000 వరకు ఆదాయం ఉన్నవారికి 15 శాతం, రూ.16,00,001 నుంచి రూ.20,00,000 వరకు ఆదాయం ఉన్న వారికి 20 శాతం చెల్లించవలసి ఉంటుంది...రూ.20,00,001 నుంచి రూ.24,00,000 వరకు ఆదాయం ఉన్నవారికి 25 శాతం , రూ.24,00,001 కంటే ఎక్కువ ఆదాయం ఉన్నవారికి 30 శాతం పన్ను వర్తిస్తుంది.

# ప్రజాసంఘాల నాయకుల వద్దకు పోలీసులు

- అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు
- ప్రజా సంఘాల నాయకులను అరెస్టు చేయడం అప్రజాస్వామికం
- రేవంత్ రెడ్డి పాలనలో అన్ని చీకటి విధ్వంసాలే
- ప్రపంచ సుందరి పోటీల వలన ఏం ప్రయోజనం?
- అటవీ విధ్వంసక చర్యలను మానుకోవాలి
- ప్రగతిశీల రాష్ట్ర కార్యదర్శి వై.గీతా మహేందర్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 2 నగర నిజం :హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ లో కొనసాగుతున్న ఆందోళనల పోరాటాలు నేటి విద్యార్థి సంఘాల చలో సెక్రటేరియట్, ఉమెన్ జేఏసీ రౌండ్ టేబుల్ సమావేశం వంటి కార్యక్రమాల రీత్యా ప్రజాసంఘాల నాయకుల వాయిస్ అణచివేయడం కోసం ముందస్తు అరెస్టులు. ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి వై గీత, %జిల్లా అధ్యక్షులు వై మహేందర్ ను వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఉదయం 3:30 కి ముందస్తు అరెస్టు చేయడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా అర్ధరాత్రి నుండి అక్రమంగా విద్యార్థి, ప్రజా సంఘాల నాయకుల అరెస్టులు అప్రజాస్వామికం రాష్ట్రంలో రేవంత్ సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత చీకటి విధ్వంసాలే కొనసాగుతున్నాయి మొత్తం భూముల పైన పడటం అభివృద్ధి పేరుతో పేదల నుండి భూముల గుంజుకోవడం ప్రభుత్వ భూములు అమ్ముకోవడం వంటి చర్యలను తెలంగాణ పౌర సమాజం సహించలేక ప్రశ్నిస్తే నిర్బంధించడం ప్రశ్నించే గొంతులను, ప్రజా సంఘాలను వాణిచివేయడం సరైనది కాదు రాష్ట్ర లో ప్రభుత్వాన్ని నడపడానికి ఆదాయం కావాలని అడ్డగోలుగా ప్రభుత్వ భూములు కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టడం, గ్రామాలలో బెల్ట్ షాపులతో మద్యం ఏరులై పారిస్తూ ఆదాయాన్ని పెంచుకోవడం దౌర్భాగ్యమైనటువంటి పరిస్థితి ప్రభుత్వాన్ని నడపడానికి ఒక వైపు డబ్బులు లేవని చెప్తూనే మరోవైపు అనవసరమైనటువంటి ఖర్చులు చేస్తూ రాష్ట్రంలో స్త్రీల యొక్క అందాల సుందరీకరణ పోటీలు ఏ ప్రయోజనాల కోసం పెడుతున్నారని విద్యా, వైద్య రంగాలను బలోపేతం చేయడానికి నిధులు కేటాయించకుండా కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఉద్యోగస్తుల కనీస వేతనం కోసం మాట్లాడుతున్న పట్టించుకోకుండా, ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ పెండింగ్ లో ఉండి జూనియర్, డిగ్రీ కాలేజీలో మూతపడడానికి సిద్ధంగా ఉన్నాయి. విద్యారంగానికి నిధులు కేటాయించమని అడిగిన విద్యార్థుల మీద లాటి జులపిస్తూ ప్రజా పోరాటాలను ఉద్యమంల పురిటిగడ్డ ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థి సంఘాల అణచివేస్తూ కాంక్షలు పెడుతూ విద్యార్థి, ప్రజా సంఘాల ఉద్యమాలను ఆపలేరు రేవంత్ సర్కార్ రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక నిర్ణయాలను వెనక్కి తీసుకోవాలి యూనివర్సిటీ భూములను వేలం వేసే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి. తెలంగాణ రాష్ట్రంలో పర్యావరణాన్ని కాపాడాలి అడవులను జీవ వైవిధ్యాన్ని కాపాడాలి అటవీ విధ్వంసక చర్యలను మానుకోవాలి.

## సన్న బియ్యం పంపిణీలో పాల్గొన్న మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ సువాసిని రెడ్డి, ఎక్స్ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నర్సారెడ్డి. ఆర్డీవో జై చంద్రారెడ్డి.

- వారితో పాటు పిఎసిఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెంట గౌడ్. పేర్ల శ్రీనివాస్ గౌడ్.







మెదక్ బ్యూరో /నగర నిజం: మెదక్ జిల్లాలోని తూప్రాన్ మనోహరాబాద్ మండలాల్లో తెలంగాణ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీల్లో భాగంగా పంపిణీలో పాల్గొన్న మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ సువాసిని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నర్సారెడ్డి. ఆర్డిఓ జయచంద్ర రెడ్డి గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వాలు రేషన్ బియ్యం దొడ్డు ఇవ్వడంతో ప్రజలు వాటిని తినకుండా అమ్ముకోవడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నరసారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రేషన్ బియ్యాన్ని తినాలంటే ఎవరు తినే పరిస్థితి లేదని, సన్న బియ్యంతో ప్రజలు తినేందుకు ముగ్గు చూపుతున్నారని, ఎగ్ సర్పంచ్ శ్రీనివాస్ గుప్తా ఆర్ కృష్ణ గౌడ్ ఆర్ రమేష్ గౌడ్ లబ్ధి పీర్ల శ్రీనివాస్ గౌడ్ విశ్వరాజ్ నవీన్, వైస్ ఎంపీపీ విట్టల్ రెడ్డి,డీలర్ అజయ్, శోభన్ రాజ్ గౌడ్, తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, ఆరు దీక్షిత్ , తదితరులు బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర కూలర్ మేళలో సరసమైన ధరల్లో మంచి క్వాలిటీతో కూలర్లు లభ్యం





మనసురాబాద్/నగర నిజం : మన్సురాబాద్ నుండి సహారా వెళ్లే రోడ్ లో సాయిబాబా గుడి సమీపంలో ప్రొప్రైటర్ నరేష్ యాదవ్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన శ్రీ వెంకటేశ్వర కూలర్ మేళలో సరసమైన ధరల్లో మంచి క్వాలిటీతో, మంచి క్వాంటిటీతో కూలర్లు లభిస్తున్నాయి. ఈ సందర్భంగా ప్రొప్రైటర్ నరేష్ యాదవ్ మాట్లాడుతూ మా వద్ద ప్రీమియం క్వాలిటీ నుండి నార్మల్ క్వాలిటీ వరకు 2500 రూపాయల నుండి 7500 రూపాయల వరకు అందుబాటులో ఉన్నాయని అన్నారు. 20 లీటర్ల నుండి 90, 125 లీటర్ల వరకు ఆకర్షించే డిజైన్లతో అన్ని రకాలైన కూలర్లు లభిస్తున్నట్లు తెలిపారు. ఈ ఎండాకాలంలో ఉండే వేడికి గుడ్ బై చెప్పాలంటే శ్రీ వెంకటేశ్వర కూలర్ మేళలో నచ్చిన కూలర్ ను తీసుకుపోవడమేనని అన్నారు. ఒక కూలర్ కొనుగోలుపై సువాసనలు వీచే పెర్ఫ్యూమ్ లు ఫ్రీ అని అన్నారు. మరిన్ని వివరాల కొరకు 8919570074 నెంబర్ కు సంప్రదించాల్సిందిగా కోరారు.




# మాజీ సింగిల్ విండో చైర్మన్ బొజ్జ మోహన్ రెడ్డి ప్రథమ వర్ధంతి



హస్తినాపురం / నగరనిజం : మాడుగుల మండలం, రంగారెడ్డి జిల్లా మాజీ సింగిల్ విండో చైర్మన్ బొజ్జ మోహన్ రెడ్డి ప్రథమ వర్ధంతిని హైదరాబాద్ హస్తినాపురం ఈదులకంటి గార్డెన్స్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అభ్యుదయ ఫౌండేషన్ ఛైర్మన్ సూదిని పద్మారెడ్డి, మోహన్ రెడ్డి కుమారుడు బొజ్జ వెంకటేశ్వర రెడ్డి, జెల్ల రమేష్ గౌడ్, యువజన కాంగ్రెస్ నాయకులు అన్నీపాక మహేష్, జింకలా భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం



గండి చెరువు గ్రామంలోసన్నబియ్యం పంపిణీ చేస్తున్న గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ భాస్కర్ చారి,ఇతర నాయకులు


అబ్దుల్లాపూర్‌మెట్, ఏప్రిల్ 2 (నగర నిజం): గండి చెరువు గ్రామంలో బుధవారం సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా అమలు చేస్తున్న ఈ పథకంలో భాగంగా, రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ భాస్కర్ చారి, స్పెషల్ ఆఫీసర్ ఇంద్రసేన రెడ్డి, డైరెక్టర్ జక్క కృష్ణారెడ్డి, సెక్రటరీ రాజశేఖర్ రెడ్డి, రేషన్ దుకాణం ఏజెంట్ భాగ్యమ్మ పాల్గొన్నారు. పేద ప్రజల గుండె చప్పుడు ప్రజా ప్రభుత్వం అని పేర్కొంటూ, ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పూజారి కొండలు గౌడ్, మాజీ ఉపసర్పంచ్ శేఖర్ రెడ్డి, మాజీ వార్డు మెంబర్లు శ్రీశైలం, లలిత, శేఖర్ గౌడ్, ఇందిరమ్మ, కమిటీ సభ్యులు గుర్రం రంగారెడ్డి, రాజు గౌడ్, బరిగెల రాము, లలిత, గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జక్క మాధవరెడ్డి, సిహెచ్ చారి, కారోబార్ కుమార్, గ్రామపంచాయతీ సిబ్బంది, యూత్ కాంగ్రెస్ నేత జి. రవి, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జంగాల కాలనీలో ఎస్డిఎఫ్ నిధుల ద్వారా సీసీ రోడ్డు



చండూరు / నగరనిజం: చండూరు మున్సిపాలిటీలోని జంగాల కాలనీలో ఎస్డిఎఫ్ నిధుల ద్వారా సీసీ రోడ్డు మంజూరు చేయడంతో, ఆ రోడ్డును వేయడం జరిగింది. ఈ ప్రాజెక్టుకు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారం అందించారు. కార్యక్రమంలో చండూరు మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్, మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ తోటి సుజాత, వెంకటేష్ యాదవ్, నల్గొండ ట్రస్మా అధ్యక్షులు కోడి శ్రీనివాసులు, మాజీ సర్పంచులు కోడి గిరిబాబు, నల్లగంటి మల్లేశం పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు కారింగు రామ్మూర్తి, ఇరిగి వెంకటేశం, బెల్లంకొండ శేఖర్, వెంకటేష్, కిరణ్ కుమార్, ఇరిగి ప్రశాంత్, ఇరిగి శంకర్, పర్వతం బాలకృష్ణ, పర్వతం నర్సింహ, పర్వతం శ్రీను తదితరులు హాజరయ్యారు.

# కేర్ హాస్పిటల్స్ మేధస్సు ఆధారిత (ఏఐ) శస్త్రచికిత్స రహిత చికిత్స విధానం ప్రారంభం




హైదరాబాద్, ఏప్రిల్ 2( నగరనిజం) : తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఆరోగ్య సంరక్షణలో కొత్త ఒరవడి సృష్టించే విధంగా, కేర్ హాస్పిటల్స్ మేధస్సు ఆధారిత (ఏఐ) శస్త్రచికిత్స రహిత (నాన్–ఇన్వాసివ్) చికిత్స విధానాన్ని ప్రారంభించింది. జాన్సన్ , జాన్సన్ జె లాబ్స్ సంస్థ మద్దతుతో అమెరికాలో అభివృద్ధి చేసిన జోగో ఆరోగ్య తంత్రజ్ఞానం ద్వారా ఈ వైద్య పద్ధతి అందుబాటులోకి వచ్చింది. ఈ మేధస్సు ఆధారిత చికిత్స విధానం నాడీ సంబంధిత (న్యూరోలాజికల్), మూత్ర సంబంధిత (యూరోలాజికల్), జీర్ణాశయ సమస్యల (గ్యాస్ట్రో ఎంటరాలజికల్) సమస్యలతో బాధపడుతున్న రోగులకు శస్త్రచికిత్స అవసరం లేకుండా (నాన్–ఇన్వాసివ్) వైద్యం అందించేందుకు రూపొందించబడింది. హార్వర్డ్ వైద్య కళాశాల (మెడికల్ స్కూల్), మాయో చికిత్సా కేంద్రం (క్లినిక్) వంటి ప్రతిష్ఠాత్మక సంస్థల్లో పరిశోధన ద్వారా పరీక్షించబడిన ఈ విధానం ఇప్పటికే అమెరికా, కెనడా, ఆసియా దేశాల్లో విజయవంతంగా అమలవుతోంది. కేర్ హాస్పిటల్స్ వైద్య సేవల ప్రధాన అధికారి (గ్రూప్ చీఫ్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్) డాక్టర్ నిఖిల్ మాథుర్ మాట్లాడుతూ, జోగో ఆరోగ్యతో మా భాగస్వామ్యం రోగుల చికిత్స విధానంలో విప్లవాత్మక మార్పును తెస్తుంది. ఈ ఆధునిక చికిత్స విధానం శస్త్రచికిత్స రహితంగా, సురక్షితంగా, సమర్థంగా పనిచేస్తుంది" అని తెలిపారు. జోగో ఆరోగ్య సహ వ్యవస్థాపకుడు, అధ్యక్షుడు శివ నాదరాజన్ మాట్లాడుతూ, కేర్ హాస్పిటల్స్ తో కలిసి భారతదేశంలో ఈ మేధస్సు ఆధారిత (ఏఐ) చికిత్సను ప్రవేశపెట్టడం మాకు గర్వకారణం. రోగుల కోలుకునే గమనాన్ని వేగవంతం చేయడంలో ఈ తంత్రజ్ఞానం కీలక పాత్ర పోషిస్తుంది" అని పేర్కొన్నారు. కేర్ హాస్పిటల్స్ ప్రాంతీయ కార్యనిర్వాహక అధికారి (జోనల్ సీఓఓ) బిజు నాయర్ మాట్లాడుతూ, "రోగుల పునరుద్ధరణ (రీహాబిలిటేషన్), చికిత్సా ఫలితాలను మెరుగుపరచడంలో ఈ తంత్రజ్ఞానం మైలురాయి అవుతుంది" అని అన్నారు. ఈ కార్యక్రమంలో కేర్ హాస్పిటల్స్ నాయకత్వ బృందంతో పాటు, వివిధ విభాగాల ప్రముఖ వైద్యులు హాజరయ్యారు. కేర్ హాస్పిటల్స్ అధునాతన వైద్యసాంకేతికతను (మెడికల్ టెక్నాలజీ) అందుబాటులోకి తెచ్చి, మెరుగైన చికిత్స విధానాలను (ట్రీట్మెంట్ మెథడ్స్) అందించేందుకు కట్టుబడి ఉంది.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE